

18వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 20 నవంబర్ 2024 పేజీలు 12


## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నగరాభివృద్ధి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి రోజులు వస్తాయి శంభీపూర్ రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఏమి సాధించామని ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చావని ప్రజా పాలన విజయోత్సవ నిర్వహిస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపుర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందని, కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నో అభివృధి పనులు చేసానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని దానికి నిదర్శనం హైదరాబాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను మిగతా 2లో

## జిల్లాలోని ప్రతి పాఠశాలలో హెల్త్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభి నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు, సమాజ నిర్మాతలని, యువత శారీరకంగా,ధృఢంగా,ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ఆజంపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్‌లో నాప్కిన్ దహన యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుతుక్రమం ప్రకృతి పరమైన చర్యఅని దాని గురించి ఏలాంటి ఆపోహలు,ఆపనమ్మకాలు,మూఢ నమ్మకాలు వీడనాడాలన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,భవిష్యత్ నిర్మాత లని ఆయన చెప్పారు. యు వత శారీరకంగా ధృఢంగా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుం దన్నారు. యంగిస్తాన్ ఫౌండేషన్‌రరా ఆజంపురా ప్రభుత్వ పాఠశాలలోని టాయి లెట్‌లో బాలికలకోసం ఇన్సినరేటర్ (నాప్కిన్ దహన యంత్రం) సురక్షితమైన రుతుస్రావంకోసం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ యంత్రంను బాలికలు ప్రతి ఒక్కరు వినియో గంలోకి తీసుకురావాలని,ఏమైనా మరమ్మతులు వస్తే వెంటనే తెలియజేసి,బాగు చేయించాలన్నారు. ఆజంపురాపాఠశాలలో హెల్త్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 384 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో హెల్త్ క్లబ్ ఏర్పాటుకు మిగతా 2లో

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా

## అధికారులు పని చేయాలి

జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, హెచ్ ఓ డి లతో ప్రజావాణి, మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ స్థాయిలో ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ పైన ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు గల కారణాలు సంబంధిత అధికారులను అడిగారు. ఫిర్యాదుల పరిష్కారంపై విశ్లేషిస్తూ, టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ప్రారంభ దశలోనే ఫిర్యాదు వచ్చినట్లయితే ఎంక్వయిరీ, తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించడానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలుపుకునేలా అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదులను పరిష్కరించడం పై దృష్టి పెట్టాలని సూచించారు. సమస్య పరిష్కరించ గలిగినదైతే వారంలోగా పరిష్కరించాలని, పరిష్కారం కాలేనిదైతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ లో వస్తున్న ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ మిగతా 2లో

## డీ-సిల్టింగ్ పనులతో తగ్గిన ఫిర్యాదులు

- స్పెషల్ డ్రైవ్‌పై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష
- ఇప్పటివరకు 1000 కి.మీ పైపులైన్ కు డీ-సిల్టింగ్, 80 వేల మ్యాన్ హెూళ్ల శుభ్రం
- అధికారుల పనితీరుపై సంతృప్తి
- ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపు
- మరింత కష్టపడితే లక్ష్యాన్ని సాధించవచ్చని వ్యాఖ్య



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో రోజూ వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడం కంటే, అసలు ఆ ఫిర్యాదుల శాతాన్ని తగ్గించడమే అసలైన విజయమని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. " సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్ " లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజుల మిగతా 2లో

# డీ-సిల్టింగ్ పనులతో తగ్గిన ఫిర్యాదులు

**మొదటి పేజీ తరువాయి :** స్పెషల్ డ్రైవ్ పై ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎండీ మాట్లాడుతూ.. స్పెషల్ డ్రైవ్ లో ఇప్పటిదాకా 8 వేల ప్రాంతాల్లో 1000 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపులైన్ కు డీ-సిల్టింగ్ పనులు నిర్వహించినట్లు తెలిపారు. అటు 80 వేల మ్యాన్ హోళ్లను శుభ్రం చేసినట్లు వెల్లడించారు. గత 46 రోజులుగా జరుగుతున్న ఈ డ్రైవ్ లో క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చాలా సెక్షన్లు మంచి పనితీరు కనబర్చాయని ప్రశంసించారు. రోజూ వారీ పనుల్లో వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుసరించిన వ్యూహాల్ని ఎండీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన టాప్-10 సెక్షన్ల అధికారుల్ని సత్కరించారు. 90 రోజుల స్పెషల్ డ్రైవ్ పై అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఎండీ వెల్లడించారు. ప్రజల నుంచే కాకుండా, ప్రజా ప్రతినిధులు సైతం సానుకూలంగా స్పందించారని చెప్పారు. వినియోగదారులకు మంచి సేవలు అందించి వారిని సంతృప్తి పరచడమే అధికారుల విధి అని పేర్కొన్నారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఎండీ ఆదేశించారు. సాధారణంగా తాగునీటి, సీవరేజ్ పైపులైన్ల విస్తరణ సమయంలో రోడ్డు తవ్వకాలను జలమండలి చేపడుతుంది. పని పూర్తి చేయగానే విధిగా రోడ్డు పునరుద్ధరణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటు ఇంకుడు గుంతల నిర్మాణంపైనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే కొనసాగించాలన్న ఆయన.. వాటిని నిర్మించుకోవాలని వినియోగదారులకు సూచించారు. నిర్మించుకోని వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్ ను ఉపయోగంలోకి తెచ్చి, వాటిని ఇంకుడు గుంతలుగా మార్చాలన్నారు. గత రెండు నెలల్లో ఎంసీసీకి వచ్చిన ఫిర్యాదుల్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ సమీక్షలో వివరించారు. స్పెషల్ డ్రైవ్ లో చేపట్టిన పనుల వల్ల రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదుల సంఖ్య తగ్గినట్లు ఆయన గుర్తించారు. **లితగ్గుతున్న ఫిర్యాదులులి....** ఈ స్పెషల్ డ్రైవ్ లో ప్రధానంగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలపై దృష్టి సారించామని ఎండీ తెలిపారు. అలాంటి వాటినే ముందుగా పరిష్కరించామని పేర్కొన్నారు. వాటికి పరిష్కార మార్గం చూపడం వల్ల.. రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు బాగా తగ్గిపోయాయని గుర్తించినట్లు ఎండీ చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు డేటా అప్ డేట్ చేయడం, అందులో పొరపాట్లకు తావు ఇవ్వకుండా పనులు నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తే.. డిసెంబర్ చివరి నాటికి రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30 శాతం తగ్గించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. డివిజన్జి వినియోగదారుల ఇంటివద్ద చోకేజీ సీవరేజ్ ఓవర్ ఫ్లో సెప్టెంబర్-24 అక్టోబర్-24, తగ్గిన ఫిర్యాదులు , శాతంలో సెప్టెంబర్-24, అక్టోబర్-24 తగ్గిన ఫిర్యాదులు , శాతంలో, కూకట్పల్లి (డివిజన్ 9) 559 341 258 43% 1013 818 195 19% , చార్మినార్ (డివిజన్ 1) 1448 956 492 34% 3196 2360 836 26% , రియాసత్నగర్ (డివిజన్ 8) 343 227 116 34% 1912 1208 704 37% ,వీ దుర్గం చెరువు (డివిజన్ 15) 492 356 136 28% 1047 641 406 39% , కుత్బుల్లాపూర్ (డివిజన్ 12) 268 185 83 31% 870 629 241 28% , మొత్తం అన్ని డివిజన్లలో కలిపి, సెప్టెంబర్లో వినియోగదారుల ఇంటి వద్ద చోకేజీ సమస్యలు 12,105 నమోదు కాగా, అక్టోబర్లో 9697 నమోదై, గత నెలతో పోలిస్తే 2408 ఫిర్యాదులు తగ్గాయి. అంటే 20% ఫిర్యాదులు తగ్గాయి. సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యలు సెప్టెంబర్లో 30,105 నమోదు కాగా, అక్టోబర్లో 23,293 నమోదై.. గత నెలతో పోలిస్తే 6812 ఫిర్యాదులు తగ్గాయి. అంటే 23% ఫిర్యాదులు తగ్గాయి. ఈ సమీక్షలో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రాహ్మణ వధూవరుల 16వ వార్షిక పరిచయ వేదిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బ్రాహ్మణ వధూవరుల 16వ వార్సిక పరిచయ వేదిక కార్యక్రమం రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో వనస్థలిపురం ఫేస్-1 రామాలయంలో ఘనంగా జరిగింది. 770 మంది వధూవరులు వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రాంగణంలోనే దాదాపు 35 మంది కి వివాహాలు కుదిరాయి. వంద వరకు వధూవరులు మాట ముచ్చట జరిగింది. ఇదే కాకుండా అంతర్జాలలో మరో 125 మంది వధూవరులు వారి విరాలు నమోదు చేసుకున్నారు. ఈకార్యక్రమానికి సి. ప్రభాకర్‌రావు, ఎం.వి శాస్త్రి, జగన్‌మోహన్‌శర్మ, మునిపల్లి శ్రీనివాస్, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అద్యక్షులు చింతపల్లి మంగపతి రావు పెళ్లి పుస్తకం ఆవిష్కరించి వేదిక ప్రాంగణంలో తల్లిదండ్రులకు వితరణ చేశారు. పోచంపల్లి శ్రీధర్‌రావు అద్యక్షుడు స్వాగతోపన్యాసం చేస్తు యువత అందరూ యుక్త వయస్సులోనే వివాహాలు చేసుకోవాలని హితవు పలికారు. కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణ మాట్లాడుతూ బ్రాహ్మణ యువత ప్రభుత్వోద్యాగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపారంలో, రాజకీయాల్లో రాణించాలని కోరారు. ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచన చేశారు. వేదిక కన్వీనర్ శ్రీ రామగిరి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ 770 మంది వధూవరులు వివరాలు పెళ్లి పుస్తకంలో ముద్రించి ఇచ్చామని వాటిలో వధూవరుల తగిన సంబంధాలు చూసుకోవాలని కోరారు. వేదిక కార్యక్రమాన్ని గొల్లపూడి రాజేశ్వర్‌రావు, పెళ్లూరి సత్యనారాయణమూర్తి, శేషాచలపతి, సుజాత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వాసుదేవరావు, పోగుల రాంబాబు, రమణరావు, యాదగిరిరావు, పివిబిడి శర్మ, జగన్నాదరావు, సోమయాజులు, సుబ్రమణ్యం, సిహెచ్‌విఆర్‌కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా గద్దర్ కుమార్తె వెన్నెల

## సాంస్కృతిక సారథి వెన్నెలను సన్మానించిన మాల మహానాడు నేతలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం వాగ్గేయకారుడు, ప్రజా గాయకుడు దివంగత గద్దర్ కుమార్తె డాక్టర్ గుమ్మడి వి. వెన్నెలను తెలంగాణ సాంస్కృఎతిక సారథి చైర్ పర్సన్ గా సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించిన సంగతి తెలిసిందే.. మంగళవారం సీనియర్ జర్నలిస్టు బొల్ల మల్ల నర్సింగరావు, మాలమహానాడు మల్కజిగిరి జిల్లా అధ్యక్షురాలు గౌరీశ్రీలు తెలంగాణ రాష్ట్ర సాంస్కృఎతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు గౌరీశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులను గుర్తించినందుకు కృఎతజ్ఞతలు తెలిపారు. ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ తెలంగాణకు చేసిన సేవ త్యాగాలకు గుర్తించి ఈ పదవి ఇవ్వడం గద్దర్ అన్న అభిమానులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## జిల్లాలోని ప్రతి పాఠశాలలో హెల్త్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :** ఈ పాఠశాల రోల్ మోడల్‌గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని, మనం మంచిగా ఉండి పది మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. టి.ఎస్. ఐ.సి.,అల్టిమెట్రిక్, యంగిస్తాన్ ఫౌండేషన్ ఆదర్శంగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకోసం ఇన్సినిరేటర్‌లను ఏర్పాటుకు కృషి చేయాల న్నారు. అనంతరం పాఠశాలలోని హెల్త్ క్లబ్ అంబసిడార్‌లకు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యా శాఖాధికారిణి ఆర్. రోహిణి,ప్రత్యేక అధికారి జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కు మార్,డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ విజయ లక్ష్మి,డిప్యూటీ ఐ.ఓస్. నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, తహసిల్దార్ వీరాబాయి, యంగిస్తాన్ ఫౌండేషన్ తరపున అరుణ్ ఏలమటి, టిసిఐసి కృతిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా

# అధికారులు పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, స్నేహ శబరీష్, సుభద్ర దేవి, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, సిఎంహెచ్వో పద్మజారాణి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నగరాభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి :** తిట్టిన ఎవరు కూడా బాగుపడలేదని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వానికి పార్టీకి అదేగతి పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప కార్యకర్తలందరూ బిఆర్‌ఎస్ పార్టీ లోనే ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. అనంతరం శంభిపూరి రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారని రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాధవరం రోజా దేవి రంగారావు , జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంతోష్ రావు, రాములు గౌడ్, కర్ణాటక రాజు, సమ్మద్, ఖాజా, జగదీష్, సాయి గౌడ్, మనీష్ గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి , పాండు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ఆర్థిక స్తోమత లేని పేదలకు సీఎం సహాయ నిధి పథకం ఆరోగ్య పెన్నిధిలా ఉపయోగపడుతున్నదని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131 కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్ పేయ్ నగర్ కు చెందిన ఎస్. హర్షిణి అనే చిన్నారి(11)కి వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన నిరుపేదలు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు. ఈ పథకం తన నిరంతర సేవల ద్వారా వందలాది మంది పేదలకు భరోసాగా నిలిచి ఆరోగ్యాలకు స్వస్థత చేకూర్చుకునేందుకు దోహదపడిందన్నారు.

# సఫిల్ గూడ మినీ టాంక్ బండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో “కార్తీక వన భోజనాలు”

## వన భోజనాలతో ఐక్యత, స్నేహాను బంధం బలపడుతుంది : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సఫిల్ గూడ మినీటాంక్ బండ్ ఏబీసీ లాఫింగ్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. క్లబ్ సభ్యురాలు, డెంటల్ డాక్టర్ సరిత శీలం కు చెందిన రాంపల్లి లోని తమ ఫాంహౌస్ లో జరిగిన కార్తీక వనభోజనాలకు వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హజరైనారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ...కార్తీక మాసంలో నిర్వహించే వనభోజనాలు మన సంస్కృతిలో భాగమని అన్నారు. వన భోజనాలతో ఐక్యత, స్నేహాను బంధం బలపడుతుందన్నారు. కార్తీకమానం లో వన భోజనాలు ఆచరించడం పూర్వకాలం నుండి వస్తుందన్నారు. ఏడాదిలో ఒకసారైనా అందరం కలిసి పచ్చని చెట్ల నడుమ భోజనం చేయటం ఆరోగ్యాన్ని,ఆహ్లాదాన్ని కలిగిస్తుందన్నారు. అంతే కాకుండా ఇది పర్యావరణ రక్షణకు ఎంతో దోహదం చేస్తుందని ఆమె తెలిపారు. ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనదన్నారు. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతి తో మమేకమై, అందరూ కలిసి ఆనందంగా భుజించడం అన్నారు. ఇంత మంచి కార్య క్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాఫింగ్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, సెక్రటరీ నాగేశ్వర రావు, సుధాకర్, దుర్గ మాట్లాడుతూ...ఈ లాఫింగ్ క్లబ్ గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటైందన్నారు. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలనుండి 200 మంది సభ్యులతో సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ మీద తాము వ్యాయామం చేస్తుంటామని తెలిపారు. తామందరం ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉంటున్నామని తెలిపారు. నేడు వనభోజన కార్యక్రమంలో తామందరం పాల్గొనడం మరింత సంతోషంగా ఉందన్నారు.

## ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న వి.ఎస్. ప్రకాశ్‌రెడ్డి



నాచారం, మేజర్‌న్యూస్ : ఇందిరా గాంధీకి నివాళు లర్పించిన వి.ఎస్. ప్రకాశ్‌రెడ్డి. మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పీసీసీ కార్మిక విభాగం ఉపాధ్యక్షులు వి.ఎస్. ప్రకాశ్‌రెడ్డి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు అని తెలిపారు. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు.

## భారతరత్న మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిలో పాల్గొన్న విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ నాయకులు నాగేష్ నాయక్, నాయకుల పర్యవేక్షణలో భారతరత్న మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నియోజకవర్గంలోని శిల్పరామం వద్దగల ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంబీసీ కార్పొరేషన్ చేర్మెన్ జెరిపాటి జైపాల్ పాల్గొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మైపాల్ యాదవ్, ఏకాంత్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జీతేందర్, యువజన కాంగ్రెస్ నాయకురాలు శృతి శ్రీకాంత్ గౌడ్, వినోద్ నియోజకవర్గం నాయకులు, మహిళా నాయకులు పెద్దతున్న పాల్గొన్నారు.

## బాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతరత్న మాజీ ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ గారి 107వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలూరు హాజరై ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి , సీనియర్ నాయకులు రాఘవులు, దొరపల్లి పరుశు రాములు, కుమార్ యాదవ్, షేక్ హయత్, నాగుల , మల్లేష్, బోడ అశోక్, బొల్లం యాకయ్య, యూసుప్, యాదగిరి, చంద్రమోహన్, రామ్మోహన్, శిరీష, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘సమగ్ర కులగణన విజయవంతం కావాలి’-ఆళ్ళరామకృష్ణ




ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ః డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ వెంకటేశ్వరరావును తెలంగాణ విద్యుత్‌శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్,సామాజిక వేత్త ఆళ్ళరామకృష్ణ బీసీ సంక్షేమ శాఖ భవనంలో(మాసబ్ ట్యాంక్ ) కలిసారు. సమగ్ర కులగణనకోసం ఎన్యుమరేటర్‌లనుపెంచాలని, ఎన్యుమరేషన్ పక్కాగా జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా కులగణన కోసం ముందుకు వచ్చిందని అన్నారు.కులాల్లో ఏబీసీడీ వర్గీకరణ ఉండేలా చూడాలని కోరారు. 18శాతమే ఉన్న బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచే విధంగా సమగ్ర కులగణన ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులకు పోకుండా, వివిధ రాష్ట్రాల సమాచారాలను పరిగణనలోకి తీసుకుని పటిష్టంగా ఈ సర్వేజరగాలని ఆళ్లరామకృష్ణ కోరారు. నైన్త్ షెడ్యూల్‌లో పెట్టి తమిళనాడులో విజయవంతమైన విధంగా , న్యాయపరమైన చిక్కులు లేకుండా ఈ సమగ్రసర్వే జరగాలని సూచించారు. ఇది విజయవంతం కావాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ వెంకటేశ్వరరావును కలిసి ఎన్యుమరేషన్ పక్కాగా జరిగేలా చూడాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ సోదరులు ఈ సర్వే విజయవంతానికి తమవంతు చేయూత నివ్వాలని కోరారు.కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆశయాలకనుగుణంగా ఈ సర్వే విజయవంతంగా పూర్తి అయ్యేందుకు అన్ని సామాజిక వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని ఆళ్ళరామకృష్ణ కోరారు.

# ముగిసిన సినిమాటిక్ ఎక్స్‌పో




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సినిమా నైపుణ్యం, సాంకేతిక ఆవిష్కరణల గురించి తెలియజేసేందుకు హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఏర్పాటుచేసిన సినిమాటిక్స్ ఎక్స్‌పో కార్యక్రమం ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాటిక్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన పలు రంగాల సాంకేతికతను తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీ రంగానికి విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలకు సినీ హీరో సుధీర్‌బాబు, పీజీ విందా చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గ్రూప్స్ చైర్మన్ రమేష్ ప్రసాద్‌కు సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు. అనంతరం రెండు మిలియన్లకు పైగా ఆన్‌లైన్ ఓటింగ్‌తో ఫ్యాషన్, టెక్, ఫుడ్ వంటి 15 రంగాల్లో అసాధారణమైన కంటెంట్‌ను సృష్టించిన వారికి తెలుగు డీఎంఎఫ్ క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ సంస్థ అవార్డులను అందించింది. ఈ సందర్భంగా సుదీప్ ఛటర్జీ, సత్యాంశు సింగ్, ఇంద్రగంటి మోహన కష్ణ వంటి ప్రముఖ వక్తలు.. స్టోరీ టెల్లింగ్, సినిమాటోగ్రఫీ మరియు సినిమాల్లో సాంకేతిక పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని సినీ దిగ్గజాలు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా, కె.కె. సెంథిల్ కుమార్ సహా పలువురు ప్రముఖుల చేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమాటిక్స్ ఎక్స్‌పోకు అపూర్వ స్పందన వచ్చిందని భవిష్యత్‌లో తాము ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## టీవీ స్వామి బాలల గేయాల ఆడియో ఆవిష్కరణ..




ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ః టీవీస్వామి రచన బాలల గేయాలు ఆడియో విడుదల అయ్యింది. ఈ ఆవిష్కరణ చెన్నై టీనగర్ కేసరి మహోన్నత పాఠశాలలో జరిగింది. కెన్సెస్ సంస్థల అధినేత కే.నరసారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. సాలూరి వాసురావు( సంగీత దర్శకులు), కే.అనిల్‌కుమార్ రెడ్డి, శ్రీరామప్రసాద్, సుభద్రప్రసాద్, హెచ్ఎం నాగుల గోపాలయ్య అతిథులుగా పాల్గొన్నారు.రవిశంకర్,సుభద్ర, శ్రీరామప్రసాద్, నాగులగోపాలయ్య గీతాలను ఆలపించారు. సురేశ్,పెన్నాశ్రీధర్‌రెడ్డి సహకారం ఈ ఆడియో రూపకల్పనలో ఉందని నిర్వాహకులు తెలిపారు.పాఠశాల పూర్వ విద్యార్థి వాసురావు తదితరులుపాఠశాల కీర్తిని పెంచుతున్నారని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నది.చైన్నైలో తన పాటలు ఆవిష్కరణకావడం ఆనందంగా ఉందని టీవీస్వామి హర్షం వ్యక్తం చేసారు.ఈమేరకు ఆయన ఓ పత్రికా ప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.

## లైబ్రరీ మహిళా ఉద్యోగులకు సత్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః చిక్కడపల్లిలోని శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్రగ్రంథాలయం(సీసీఎల్)లో ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి ని పురస్కరించుకుని మహిళాదినోత్సవం నిర్వహించారు.57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని గ్రంథాలయ రిటైర్డ్ మహిళాఉద్యోగులను,సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి కలెక్టర్ పళిని కదిరవన్ (ఐఏఎస్ ),సంస్థ కార్యదర్శి పి.పద్మజ,ఫణికుమార్ (ఈడీ) ,తుమ్మసత్యనారాయణ,చంద్రయ్యపాల్గొన్నారు.రిటైర్డ్ ఎంప్లాయిస్.. ఆముక్తమాల్యద,లక్ష్మీకుమారి, రమాదేవి, లలిత, గంగాభవాని, ఝాన్సీ,సుజాతపాండురంగారెడ్డి తదితరులను సత్కరించారు. పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో ఉంచామని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన చేసామని పళిని కదిరవన్ పేర్కొన్నారు. దీనివల్ల మంచి ఫలితాలు కూడా వచ్చాయని పోటీపరీక్షల్లో గ్రంథాలయ సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. 144సెక్షన్ నగరంలో అమలులో ఉండటం,నిరుద్యోగుల ఆందోళనలు జరిగే అవకాశం ఉందనే ఇంటలీజన్స్‌రిపోర్ట్,పోటీపరీక్షలు ఉండటం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయనే ఇత్యాది కారణాలతో ఈసారి గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించలేకపోయామని, అఫ్జల్‌గంజ్ స్టేట్ లైబ్రరీలోనే ఉత్సవాలు జరుగుతున్నాయని కార్యదర్శి పి.పద్మజ పేర్కొన్నారు.మహిళాఉద్యోగులు ప్రతిభారెడ్డి, ఎల్.చంద్రకళ, ఎం.సుబ్బలక్ష్మి, సీతామహాలక్ష్మి,మంజుల వాణి,విజయలక్ష్మి,ఉమ,మహేశ్వరి, రే ణుక లతో పాటు నగరంలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో పనిచేస్తున్న మహిళాఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగసంఘాల నేతలు ,ఉద్యోగులు అయోధ్య,సుకేశ్, అవినాశ్‌శాస్త్రి, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, అనిల్, మహేందర్,నరేందర్,మహేశ్‌గౌడ్,వరప్రసాద్, జానకిరాములు,ముత్యం, కే.రాజేశ్, అశోక్‌బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి

## • జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం • తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం అని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ బాలల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ వాసు ఆధ్వర్యంలో పిల్లల పుస్తక ప్రదర్శనను చైర్మన్ రియాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రంథాలయం ఒక దేవాలయం వంటిదని ప్రతి ఒక్క పుస్తకం అపారమైన జ్ఞానానికి నిదర్శనం గా ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి పుస్తక పటనాన్ని అలవాటు చేసుకోవాలని పుస్తకం మంచి స్నేహితుని వలె అండగా ఉంటుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో చిన్నారులు విపరీతంగా సెల్ఫోన్ వాడకానికి అలవాటు పడి చెడు సావాసాల బారిన పడుతున్నారన్నారు. కనీసం పుస్తకం దాని విలువలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పుస్తక పఠనంపై మక్కువను పెంచే విధంగా చేయాలన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. పుస్తక పఠనం వార్తాపత్రికల పట్టణంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నిరంతరం అక్షర జ్ఞానం వైపు అడుగులు వేయాలని సూచించారు. చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కోవాలని ఊరికే అనలేదని బాహ్య సౌందర్యం కంటే పుస్తక పఠనం ద్వారా అంతర్గత సౌందర్యాన్ని పెంపొందించుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర వాసు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యుడు బుచ్చి రెడ్డి , సిపిఎం పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ ఎండి అబ్బాస్, రైతు సంఘం శోభన్ నాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్,కేవీపీస్ రాష్ట్ర కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు, కృాఎష్ణారెడ్డి, ధనలక్ష్మి, సిద్దు, సుభాషిని, రఘు, కాశి తదితరులు పాల్గొన్నారు

# ఫ్రీడం ఆయిల్‌కు అనుకూలంగా కోర్టు తీర్పు




మాదాపూర్,మేజర్ న్యూస్ : మీ ఆరోగ్యానికి తగిన న్యాయం జరిగిందా? ఇది కేవలం ప్రశ్న కాదు; ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తమ ఆకర్షణీయమైన కొత్త యాడ్ క్యాంపెయిన్, కోర్ర్టూమ్‌లో ఇది ఒక సవాలు. నాటకీయమైన, ఉత్సాహపూరితమైన కోర్ర్టూమ్ సెట్టింగ్లో, ఫ్రీడమ్ సన్ఫ్లవర్ ఆయిల్ అందరికీ ఆరోగ్యం వంట నూనె కల్తీకి వ్యతిరేకంగా శక్తివంతమైన ప్రకటన చేస్తుంది. అన్ని సన్ ఫ్లవర్ నూనెలు ఒకే విధమైన స్వచ్ఛత మరియు నాణ్యతను అందించవు వినియోగదారులు తమ ఇంటిలో వినియోగం కోసం నిర్ణయం తీసుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. హాస్యం తీవ్రత యొక్క ఆకర్షణీయమైన మిశ్రమం ద్వారా, తమ వంట నూనెను ఎన్నుకునేటప్పుడు స్మార్ట్, సమాచారం తో కూడిన ఎంపికలు చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ కేసు యొక్క తీర్పు దాని నాణ్యత స్వచ్ఛత కోసం విశ్వసించదగిన ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్కు అత్యధికంగా అనుకూలంగా ఉంది.

# సబ్ స్టేషన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలి

## కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ని కోరిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సబ్ స్టేషన్ ల నిర్మాణము కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పీఏసీ పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం అమీర్ పెట్ లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఆరెకపూడి గాంధీ చర్చించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో ప్రజా సౌకర్యార్థం కాలనీల సౌకర్యాల కోసం కేటాయించిన స్థలంలో సబ్ స్టేషన్ ల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలం కేటాయించాలని అనుమతి ఇవ్వాలని,సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరారు.అతి పెద్ద కాలనీలు ఆయిన మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో 1 ఎకరం స్థలం కెటయించేలా చర్యలు తీసుకోవాలని , అట్టి స్తలంలో సబ్ స్టేషన్ నిర్మించుకోవడానికి ఎంతగానో తోడ్పడతుంది అని పెద్ద కాలనీ లు కావడం వలన నిత్యం కరెంట్ అంతరాయం ఏర్పడుతుంది అని కాలనీ వాసులకు, పక్క కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలంటే ఆ ప్రాంతంలో సబ్ స్టేషన్ల నిర్మాణము అవసరం ఎంతగానో ఉంది అని , సబ్ స్టేషన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,ప్రజలకు సాంత్వన చేకూరుతుంది, ప్రజా అవసరాల దృాఎష్ట్యా స్థలం కెటయించాలని, కెటయించిన వెంటనే పనులు చేపట్టి సబ్ స్టేషన్ నిర్మాణము చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చైర్మన్ గాంధీ తెలిపారు. హెచ్ఎండిఏ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించారు.

# ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది

## స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుండగా.. ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోందని స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్ పేర్కొన్నారు. మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో గల 128 వార్డ్ జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సంబందించి భద్రపరిచిన పత్రాలను స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్ ఐఏఎస్ పరిశీలించారు. సర్వేకి సంబంధించిన వివరాలను ఉప కమిషనర్ ఎల్.పి మల్లా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భగత్ సింగ్ నగర్ లో కొనసాగుతున్న సర్వేని ఎన్యుమరేటర్ ద్వారా వివరాలు సేకరించి వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ ఎల్.పి మల్లా రెడ్డి, డీపీవో హరి ప్రియ, నోడల్ ఆఫీసర్స్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంకోసం భూసేకరణకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏలివేటెడ్ కారిడార్ల నిర్మాణంకోసం ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్యారడైజ్ జంక్షన్‌నుంచి శామీర్‌పేట్ ఓ.ఆర్.ఆర్. జంక్షన్(ఎస్.హెచ్-01)వరకు,ప్యారడైజ్ జంక్షన్‌నుంచి రాజేంద్రనగర్ డైరీ ఫామ్ (ఎన్.హెచ్.-44)వరకు నిర్మించనున్న ఏలివేటెడ కారిడార్ భూ సేకరణకోసం మంగళవారం నోటిఫికేషన్‌ను జారీ చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిప్యూటీ కలెక్టర్లు,సబ్ రిజిస్టర్లు,సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన రెవెన్యూ గ్రామాలవారిగా భూసేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనిఅధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటచారి,ె స్పషల్ డిప్యూటీ కలెక్టర్లు,సబ్ రిజిస్ట్రార్లు,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



# అపోలో రేడియోలజీ ఇంటర్నేషనల్ సముపార్జనతో గ్లోబల్ టెలిరాడియాలజీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ : అపోలో రేడియోలజీ ఇంటర్నేషనల్ అపోలో హాస్పిటల్స్ యూనిట్ గ్రూప్ భారతదేశంలో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ఒక ప్రీమియర్ గ్లోబల్ టెలిరేడియాలజీ ప్రొవైడర్ సంతోషిస్తున్నాము యొక్క అతిపెద్ద ఇన్హెల్త్ గ్రూప్ యొక్క రేడియాలజీ రిపోర్టింగ్ వింగ్ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది రోగనిర్ధారణ ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల ప్రత్యేక ప్రదాత. ఈ సముపార్జన ఏఆర్ఐ లను పటిష్టం చేస్తుంది ప్రపంచవ్యాప్తంగా రేడియాలజిస్ట యొక్క క్లిష్టమైన కొరతను పరిష్కరించడానికి నిబద్ధత, యాక్సెస్ను మెరుగుపరుస్తుంది యుకె అంతటా ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన డయాగ్నస్టిక్ సేవలు. అంచనా నివేదిక రెండు మిలియన్లకు పైగా ఉంది ఏటా స్కాన్ చేస్తుంది, 24 దేశాలను కవర్ చేస్తుంది 200+ ఆరోగ్య సంరక్షణ సంస్థలకు సేవలను కొనసాగిస్తోంది. ఈ సహకారం రేడియాలజీని అందించడంలో ఇన్హెల్త్ నైపుణ్యం యొక్క అతుకులు లేని కలయికను సూచిస్తుంది యొక్క మరియు యొక్క గ్లోబల్ రీచ్, టెక్నికల్ ఎక్సలెన్స్ -పవర్డ్ నివేదించడం పరిష్కారాలు. కలిసి, విస్తృాఎత నెట్వర్క్లో రిపోర్టింగ్ సేవలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి లోని -భాగస్వాములు, రేడియాలజీ సిబ్బందిలో క్లిష్టమైన అంతరాలను పరిష్క రిం చడం రోగులకు అందించడం ఖచ్చితమైన, సకాలంలో నిర్ధారణలతో కోసం సీఈఓ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస రాజు కలిదిండి ఇలా అన్నారు.

# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీటి సరఫరా చేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : భవిష్యత్తు దృాఎష్టిలో పెట్టుకుని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీటి సరఫరా పనులు చేయాలని, మంచినీటి సమస్యలతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకాన ంద పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ -2, కైసర్ నగర్ వాసులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న మంజీరా నీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల మంచి నీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజీరా నీటి పైప్ లైన్ ను వేయించగా ఎన్నికల కోడ్ తో మంజీరా నీటి మెయిన్ లైన్ కు కాలనీకి వచ్చే కనెక్షన్ ను కలపకపోవడంతో మంజీరా నీటి సరఫరా లేక నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఫోన్ ద్వారా జలమండలి అధికారులతో మాట్లాడుతూ కాలనీలలో లక్షల రూపాయలను వెచ్చించి చేపట్టిన మంజీరా నీటి పైప్లైన్ ను వెంటనే మెయిన్ లైన్ కు కలిపి ప్రజలు ఎదుర్కొంటున్న మంజీరా నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అజయ్ గుప్తా, సీనియర్ నాయకులు సాయిబాబా, రసూల్ బాయ్, సురేష్, ఉషన్ బీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్:మల్కాజిగిరి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్ ను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేరేడ్ మెట్ ఆర్ కే పురం బ్రిడ్జి వెంటనే మరమత్తులు చేపట్టాలని, ఈ బ్రిడ్జి వెడల్పు చేసేందుకు చొరవ చూపించాలని కోరారు. అదే విధంగా ఎన్ ఎండీసీ నుండి జెడ్ టీ ఎస్ చౌరస్తా వరకు బాక్స్ డ్రైన్ పను లు ఎస్ఎన్ డిపి లో భాగంగా నిర్మించాలని కోరారు. సిఆర్ ఎంపి పరిధిలోని అన్ని రోడ్లను రిపేర్ చేయాలని, యాప్రాల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని, మౌలాలి మారుతీనగర్, ఆర్టీసి కాలనీ మెయిన్ రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని, బలరాంనగర్ ఎస్.టీ.పి డిసిల్టింగ్ చేయాలని ఎమ్మెల్యే, జోనల్ కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్,మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాముయాదవ్, భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఇషితా కూచిపూడి నృత్య ప్రదర్శన





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శిల్పారామం లో నిర్వహించిన శ్రీ గీతికా కూచిపూడి ఆర్ట్ అకాడమీ కూచిపూడి నృత్య పోటీలలో చిన్నారులు ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు. నాట్యగురువులు లక్ష్మి కృష్ణ, డైరెక్టర్ అనంత కృష్ణ ప్రత్యేక శ్రద్ద కనబర్చి చిన్నారులకు అద్భుత శిక్షణ అందించారు. చిన్నారి ఇషితా ప్రదర్శన పలువుర్ని ఆకట్టుకుంది. ఇషితను అభినందించి సర్టిఫికెట్ ప్రధానం చేసారు.

# చలో ఢిల్లీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని తల్కో తోర స్టేడియంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా వంటి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా గత పది ఏండ్లుగా మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల మీద మతతత్వవాదులు అనేక దాడులు చేస్తున్నారని తెలిపారు. వారిని బిజెపి ప్రభుత్వం కాపాడుతూ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు. మోడీ పాలనలో బిజెపి పాలిత ప్రాంతాలలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు.




దళితులను హీనంగా, నగ్నంగా చిత్రీకరిస్తూ నేరస్తులకే వత్తాసు పలుకుతున్న బిజెపికి బుద్ధి చెప్పాలని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఒక తాటిపైకి వచ్చి మోడీపై ఉద్యమం చేయకుంటే రానున్న రోజుల్లో స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కనుక తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక సంఖ్యలో ఢిల్లీకి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు రవితేజ, శ్రీనివాస్, రాజేశ్వరరావు, నరసింహ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వేస్టేజ్ను తొలగించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో హార్టికల్చర్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చెట్ల కొమ్మలను నరికి తొలగించకపోవడంతో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. శాంతి థియేటర్ మెయిన్ రోడ్డు , గల్లీలలో ఉన్న చెట్టుకొమ్మలను జిహెచ్ఎంసి వెహికల్ సహాయంతో దగ్గరుండి తొలగించారు. డివిజన్ అంతటా గ్రీన్ వేస్టేజ్ పేరుకుపోయినందున సాధ్యమైనంత త్వరగా వెహికల్ సాయంతో తొలగించాలని జిహెచ్ఎంసి సిబ్బందికి ఆదేశించారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..దేశ మాజీ ప్రదాన మంత్రి ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు మంగళవారం హెచ్ బికాలనీలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి,చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కార్పోరేటర్ పావనిరెడ్డి,కాంగ్రేస్ నాయకులు సీతారాంరెడ్డి,విఠల్ నాయక్,నాగిళ్ల బాల్ రెడ్డి,అంజయ్య,కాశెట్టి ప్రసాద్,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,నాగశేషు,నెమలి అనిల్,మల్లారెడ్డి,తోటకూర శ్రీకాంత్,బోడిగె ప్రభుగౌడ్,శ్రీకాంత్ యాదవ్ లతో పాటు కార్యకర్తలు పాల్గోన్నారు.

# దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఇందిరాగాంధీ : టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల హృదయాల్లో ఇందిరమ్మ రాజ్యంతో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి, గాంధీ భవన్ లో ఇందిరాగాంధీ చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, డా. సత్యం శ్రీరంగం, రఘువీరా రెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ లు హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, వరుసగా 3 పర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేసి ఐరన్ లేడీ అఫ్ ఇండియాగా పిలువబడిన ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. గరీబీ హటావో నినాదంతో నలభై మూడు రోజులపాటు దేశమంతటా పర్యటిస్తూ 300సభలు, 36వేల మైళ్లు పర్యటన చేసి ప్రజల దృష్టిలో గొప్ప నాయకురాలుగా పేరు సంపాదించుకుందన్నారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలోను, అణు పరీక్షల సమయంలోను, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిరాగాంధీ గారు ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని అన్నారు. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలతో దేశాన్నిఅభివృద్ధి చేయాలని తమ తండ్రి ఆంకాక్షమేరకు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశ పెట్టి ఆర్థిక పరిస్థితి చక్క పెట్టారు. అనేక పథకాల ద్వారా ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకుని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాగాలాండ్ ముఖ్యమంత్రితో సుచిరిండియా ఎండీ లయన్ వై. కిరణ్ భేటీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : బల్గేరియా కాన్సుల్ సుచిరిండియా సీఈఓ, ఎండీ లయన్ వై కిరణ్, ఢిల్లీలోని నాగాలాండ్ హౌస్లో నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫ్యూ రియోని కలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర భాగస్వామ్యం అభివృద్ధికి సంబంధించిన అవకాశాలపై విస్తృత చర్చ జరిగింది. నీఫ్యూ రియో అద్భుతమైన నాయకత్వాన్ని అభినందిస్తూ,.లయన్ వై కిరణ్ , "ఆయన ఒక విజనరీ నాయకుడు.రాష్ట్ర పురోగతి పట్ల ఆయన చూపిస్తున్న అపారమైన నిబద్ధత మరియు నాయకత్వ గుణాలు స్ఫూర్తిదాయకం. ఆయన నాగాలాండ్ అభివృద్ధిపట్ల ఉన్న అభిరుచి నిజంగా ప్రేరణ కలిగించిందని తెలిపారు. ఈ చర్చ లో ముఖ్యంగా పర్యాటకం, సంస్కృతి రంగాల్లో నాగాలాండ్ అభివృద్ధి కోసం వినూత్న ఆలోచనల ను నీఫ్యూ రియో పంచుకున్నారు.ఈ సందర్భంగా, లయన్ వై కిరణ్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధి కార్యక్రమాలకు సలహాదారుగా నియమించాలని ముఖ్యమంత్రి కోరారు.

ఈ ప్రతిపాదన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, లయన్ వై కిరణ్ అన్నారు,ఈ ఆహ్వానాన్ని అందుకోవడం నాకు గౌరవకరంగా అనిపిస్తోంది. పర్యాటక సాంస్కృతిక రంగాల పట్ల ఉన్న నా మక్కువతో,ఈ మార్పు ప్రయాణంలో భాగస్వామ్యం కావడం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నాను. ఈ భాగస్వామ్యం నాగాలాండ్ భవిష్యత్తు అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. అదేవిధంగా, రాబోయే హార్న్బిల్ ఫెస్టివల్ 2025 యొక్క ప్రాముఖ్యతను ఉద్దేశించి, "ఇది నాగాలాండ్ భవిష్యత్తుకు గొప్ప దార్శనికత కు గేట్వే"అని పేర్కొన్నారు. ఈ సమావేశం నాగా లాండ్ సాంస్కృతిక,ఆర్థిక ప్రాధా న్యతను పెం పొం దించేందుకు కీలక భాగ స్వామ్యాలను ఏర్పర చడంలో ఒక ముఖ్యమైన అడు గుగా నిలిచింది. నాగాలాండ్ను పర్యాటక సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల లయన్ వై కిరణ్ తన ఆత్మీయ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# గ్రామ బొడ్రాయిని తొలగించిన వ్యక్తులపై ఎస్సి, ఎస్టీ కేసు పెట్టాలని డిజిపికి పిర్యాదు చేసిన మాతంగి



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం దళితుల ఆరాధ్య దైవం గ్రామ అధిష్టాన దేవత (బొడ్రాయి)ని తొలగించిన వ్యక్తులపై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ, డిజిపి కి, కరీంనగర్, పోలీస్ కమిష నర్లకు పిర్యాదు చేసింట్లు అరుంధతీయ అసహాయ అనాధల వృద్ధుల సంక్షేమ సంఘం, వ్యవస్థాపక అధ్యక్షులు. మాతంగి హనుమయ్య వెల్లడించారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండల్ లోని లక్ష్మి పురం గ్రామం లోని దళితుల గ్రామ అధిష్టాన దేవతను తొలగించిన మాజీ సర్పంచ్ బొమ్మ ఈ శ్వర్ గౌడ్, కాంట్రాక్టర్ పృద్విధర్ రావు లపై ఎస్సి ఎస్టీ. కేసు నమోదు చేయాలనీ రాష్ట్ర పోలీసు ఉంటాధికారులకు పిర్యాదు చేశారు. నిందితుల స్వంత ఖర్చులతో బొడ్రాయి ని అదే చోట నెలకొల్పేలా పోలేసు, రెవిన్యూ అధికారులను కోరారు. అధికార మధం తో దళితులను అవమానించిన దోషలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో సైదులు

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



జవహర్ నగర్, మేజర్న్యూస్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాప్రా మండలంలో అత్యధికంగా ప్రభుత్వ స్థలాలు ఉన్న జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కీసర ఆర్డీవో పి సైదులు పర్యటించారు. మంగళవారం ఉదయం తాహాశీల్దార్ సుచరితతో కలిసి జవహర్‌నగర్‌లోని సర్వేనంబర్ 773, 774, 804, 808, 809 ప్రభుత్వ భూములకు వేసిన ఫెన్సింగ్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో సైదులు మాట్లాడుతూ...ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గజం స్థలం కూడా కబ్జా కాకుండా చూడాలని, భవిష్యత్‌లో ప్రజావసరాల కోసం ప్రభుత్వ భూములను కాపాడాలని ఆదేశించారు. ఫెన్సింగ్‌ను కబ్జాదారులు తొలగించకుండా కడీలపై ప్రభుత్వ ల్యాండ్ అని స్టిక్కరింగ్ వేయించి , ప్రతి కడీని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఎవరైనా కడీలను తొలగిస్తే ఎంతటి వ్యక్తులు ఉన్నా వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజావసరాల కోసం ఇప్పటి వరకు అలాట్ అయి అభివృద్ధి జరగని ఖాళీ ప్రభుత్వ భూములను కబ్జా చేయకుండా నిఘా పెట్టలని తెలిపారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములకు చుట్టూరా పెన్సింగ్ వేసి కాపాడుతున్న తాహాశీల్దార్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో గిర్దవార్ విజయేందర్ సాయి, సర్వేయర్ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం శ్రీ చైతన్యలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలి: డిఆర్‌డిఓ సైంటిస్ట్ డాక్టర్ రాజేష్‌కుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారని డి.ఆర్.డి.ఓ సైంటిస్ట్ డాక్టర్ ఎస్. రాజేష్‌కుమార్ తెలిపారు. వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్ విజేతలకు ఆయన నాసా కిట్లు, బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్దులను పాఠ్యాంశాలతో పాటు సామూహిక అంశాలు, టెక్నాలజీలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్దులు ప్రదర్శించిన అంతరిక్ష నివాస నమూనాలను తిలకించి ప్రశంసించారు. శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.యం టి. సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఏ.ఓ మల్లేష్, నాసా ఇన్‌చార్జ్ ఖాసీమ్, అధ్యాపకులు, విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హస్త కళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన బంగారు ఆభరణాల అద్భుత సేకరణ

## స్వర్ణాకృతిని ప్రారంభించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్




వనస్థలిపురం,మేజర్న్యూస్:ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన బంగారు, వజ్రాభరణాల రిటైల్ చెయిన్లలో ఒకటైన బలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎంతో ప్రత్యేకమైన కొత్త సేకరణ స్వర్ణాకృతిని షో రూమ్‌లో సోమవారం ప్రారంభించింది. భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని సమకాలీన డిజైన్లతో అందంగా సమ్మిళతం చేసి తయారుచేసిన సున్నితమైన బంగారు ఆభరణాల సేకరణలను ఈ క్లాసిక్ క్యూరేషన్ ప్రదర్శిసుంది. అత్యంత నైపుణ్యం కలిగిన హస్తకళా స్వర్ణకారులచే కళాత్మకత, నైపుణ్యం కలబోసి రూపొందించబడిన అద్భుతమైన ఈ సేకరణను ప్రదర్శిస్తూ తమ ప్రచారానికి శ్రీకారం చుడుతుంది. కాలానికి అతీతమైన గాంభీర్యాన్ని శక్తిని మూటగట్టుకొని సంప్రదాయం, ఆధునికతలను సమతూకం చేసుకుంటూ తమ ప్రయాణం కొనసాగిస్తున్న మహిళలకు ఈ స్వర్ణాకృతి ఒక ప్రతీక. తరతరాలుగా చెప్పుకుంటున్న భారత దేశ వారసత్వాన్ని ప్రతి బింబిస్తు ఈ ఆభరణాల్లోని ప్రతి భాగం చక్కగా చేతితో తయారు చేయబడింది. ఇందులో క్లిష్టమైన నమూనాలు, సున్నితమైన ఫిలిగ్రి, సవివరణాత్మకంగా అలంకరించబడి ఉంటాయి. సౌందర్యం, గత వైభవం యొక్క సమ్మేళనాన్ని ఇష్టపడే మహిళల కోసం రూపొందించబడిన ఈ స్వర్ణాకృతి ఆభరణాలను వారి స్వీయ గాథల్లో భాగం చేసుకోవడానికి స్వాగతిస్తుంది. స్వర్ణాకృతి శ్రేణి ప్రార ంభోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం పి ఆహ్మద్ మాట్లాడుతూ హస్తకళలతో తయారు చేసిన ప్రతి స్వర్ణాకృతి బంగారు ఆభరణ ంతో అందంతో పాటు, వారసత్వాన్ని, గాంభీర్యాన్ని వేడుకగా జరుపుకుంటామని తెలిపారు. అధునీకతను అలింగము చేసుకుంటూ సంప్రదాయాన్ని మెచ్చే మహిళలకు ఈ సేకరణ ఒక నివాళి అని, మా కస్టమర్లకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పట్ల ఉన్న నమ్మకాన్ని నిలబెట ్టడమే కాకుండా నాణ్యత, పారదర్శకత, విలువకు సంబంధించిన మా వాగ్దానాన్ని స్వర్ణాకృతి ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# కర్మన్ ఘాట్ ధ్యానంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా సామూహిక శ్రీ గణపతి హెూమం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో మంగళవారం సంకష్ట హర చతుర్థి పురస్కరించుకొని ఆలయ వేద పండితులు ఆర్. చంద్రకాంత్ శర్మ, అర్చకులు కె. సంతోష్ కుమార్ ల ఆధ్వర్యములో ఉదయం సామూహిక శ్రీ గణపతి హోమము నిర్వహించడం జరిగినది. ఇట్టి గణపతి హోమములో హోమము టిక్కెట్టు పొందిన భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయుటకు తెలంగాణ ప్రభుత్వము ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వుల మేరకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతూ దెవస్థానము ద్వారా ప్రకటన జారీ చేయడం జరిగినది. దరఖాస్తుదారులు నోటీసు జారీ చెసిన తేది నుండి 20 రోజుల లోపుగా శ్రీయుత సహాయ కమీషనరు, దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా వారికి నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులు సమర్పించాలని ఆలయ ఈవో ప్రకటన తెలిపారు.

ప్రభుత్వ లేఖను వ్యతిరేకిస్తూ..

# అంబేద్కర్ వర్సిటీలో సంతకాల సేకరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ)కేటాయించాలనే ప్రభుత్వ లేఖను వ్యతిరేకిస్తూ ,ఉద్యోగులు మంగళవారం నిరసనను కొనసాగించారు. ప్రభుత్వం తన ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా. పి. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 20న (బుధవారం) ప్రభుత్వ లేఖకు వ్యతిరేకంగా ఉద్యోగుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు బైఠాయించి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను కొనసాగించారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు డా. ఎల్వీకే రెడ్డి, డా. బానోత్ ధర్మ,కాంతం ప్రేమ్ కుమార్,డా.రాఘవేంద్ర డా. రజిత; డా.అవినాష్; డా.కిషోర్, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఎక్సటెన్షన్స్ వద్దు - ప్రమోషన్స్ ముద్దు కార్యక్రమానికి, టీజీఓ సెంట్రల్ అసోసియేషన్ మద్దతు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఎక్సటెన్షన్స్ కు రికమెండ్ చెయొద్దని టీజీఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ గౌడ్,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నీటి పారుదల శాఖ కార్యాలయం జలసౌధ లో ,ఏఈఈ అసోసియేషన్ తలపెట్టిన ఎక్సటెన్షన్స్ వద్దు -ప్రమోషన్స్ ముద్దు అనే నిరసన కార్యక్రమానికి టీజీఓ మద్దతు ఇచ్చింది. ఈ క్రమంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ( పరిపాలన)ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,డిపార్ట్మెంట్ లో ఒక పోస్ట్ సర్వీసు ఎక్స్టెన్షన్ ఇవ్వడం వలన అర్హులైన ఆరుగురు జూనియర్ ఇంజనీర్ల ప్రమోషన్లు అడ్డుకున్నట్లు అవుతుందని,జూనియర్ అధికారులను నిరుత్సాహపరుస్తుందని తెలిపారు. స్తబ్దత ఆలస్యమైన పదోన్నతులు ధైర్యాన్నిఉద్యోగ సంతృాప్తిని తగ్గిస్తాయన్నారు. అనంతరం సెక్రటేరియట్ లో నీటిపారుదల శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. సెక్రెటరీ సానుకూలంగా స్పందించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృాఎష్టికి తీసుకువెళ్తాం అని చెప్పినట్లు తెలిపారు. 17 సంవత్సరాల సర్వీసు చేసి తగినన్ని ఖాళీలు ఉన్న కూడా ప్రమోషన్స్ రాక,200 మందిఅసిస్టెంట్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నిరాశతో ఉండిపోయారని రాహుల్ బొజ్జా దృాఎష్టికి తీసుకువెళ్ళారు. వీరికి తక్షణమే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గా ప్రమోషన్స్ ఇస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంకి తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ నాగరాజు, మిగత ఇంజనీర్ లు హాజరై మద్దతు తెలిపారు.

## ఆపదలో అందరికీ అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు.

**వైద్య చికిత్స నిమిత్తం లక్ష్మారెడ్డికి రూ 60 వేలు ఆర్థిక సాయం అందచేసిన మైనంపల్లి**

ఇటీవల మార్నింగ్ వాకింగ్ కు వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలై, ఈసీఐఎల్ సూర్య ఆర్థో ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి విలేఖరి లక్ష్మారెడ్డిని మంగళవారం మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయనకు మెరుగైన వైద్య చికిత్స అంద చేయాలని అక్కడి డాక్టర్లను ఆయన కోరారు. లక్ష్మారెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి తన విధులకు హజరుకావాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడికి ధైర్యం చెప్పి, వైద్య చికిత్స నిమిత్తం తన స్వంతంగా 50 వేల రూపాయలు, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు టీ. వెంకటేష్ యాదవ్ మరో 10,000 రూపాయలను మొత్తం రూ 60 వేలు లక్ష్మారెడ్డికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సీనియర్ నా యకులు సతీష్ కుమార్, ఎస్ఆర్ ప్రసాద్,పోతుల వినోద్ యాదవ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వెంకటేష్, చుంకు శ్రీనివాస్, లక్ష్మికాంత్ రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి , నాణ్యత లేమి పనులపై కార్పొరేటర్ శ్రవణ్ ఆగ్రహం



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: బాక్స్ డ్రైనేజీ అసంపూర్తి , నాణ్యత లేమి పనులపై మంగళ వారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విమలాదేవినగర్ గౌతమీ స్కూల్ నుండి, ఓల్డ్ మల్కాజిగిరి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వరకు దాదాపు 2కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా బాక్స్ డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందన్నారు. తొలి దశ పనులలో బజరంగ్ స్టోర్స్ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు డ్రైన్ గత 3నెలల క్రితం పూర్తి కాగా, మిగతా పనులను ఇంకా ప్రారంభించ లేదన్నారు. ఇటీవల తాను సంబంధిత అధికారులను ఇక్కడికి ఇన్స్పెక్షన్ కు పిలిచి, పూర్తి అయిన భాగాన్ని జేసీబీతో చదును చేయించి, పైన రోడ్డు వెయ్యడానికి నిధులు కూడా మంజూరు చేయించానని కార్పొరేటర్ చెప్పారు. రిస్టోరేషన్ పూర్తి కాకుండా మిగతా భాగాన్ని మంగళవారం కాంట్రాక్టర్ తవ్వడం, కనీసం ఇక్కడ బ్యారికెడ్లు ఏర్పాటు చేయక పోవడం, ట్రాఫిక్ డైవర్షన్ కోసం ట్రాఫిక్ పోలీసులకు ఇన్ ఫార్మ్ చేయక పోవడంతో కార్పొరేటర్, అధికారులను నిలదీశారు. వెంటనే బ్యారికెడ్లు ఏర్పాటు చేయించి, ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. 48 గంటలలో రోడ్డు పనులు మొదలు పెట్టాలని, పనికి సంబంధించి పూర్తి వివరాలు, ఎప్పటి వరకూ ఈ పనులు పూర్తి చేస్తారో తదితర పూర్తి వివరాలతో కూడిన ఫ్లెక్సీ లను పని జరుగుతున్న స్థలంలో ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈఈ లక్ష్మణ్, డి.ఈ మహేష్, ఏ. ఈ నవీన్, రమేష్, పవన్, రవి, స్వాతి, రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాలకు బంధు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్ సిపి భవన్ లో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజులు మాట్లాడారు. ఈ బంద్ వలన మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఆగమయ్యే పరిస్థితిలు నెలకొన్నాయన్నారు. ఒకపక్క డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులు కట్టి ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న వేళ, డిగ్రీ కళాశాలల బంద్ చేయడంతో పేద విద్యార్థులందరూ విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన చెందారు. గత నెల రోజుల నుండి బకాయి ఫీజులు విడుదల చేయాలని ప్రధాన డిమాండ్ తో డిగ్రీ కళాశాల యజమాన్యాలు ప్రత్యక్ష ఆందోళనలకు దిగి రాస్తారోకోలు, కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించిన విషయం ప్రభుత్వానికి తెలిసిందే అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రైవేట్ యాజమాన్యాలతో చర్చలు జరిపి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. కానీ నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. దీంతో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించమని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగామంటూ ప్రకటించాయి.కావున




తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వంను డిమాండ్ చేసింది. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపట్టుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, జిల్లా నాయకులు కె. ఝాన్సీ, జి. యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలంలో చెత్త పారవేయవద్దు కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ



**చెత్త పారవేస్తే వెయ్యి రూపాయల జరిమానా : నాగరాజు, శానిటరీ సూపర్ వైజర్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బహిరంగంగా చెత్త పారవేయవద్దని , పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలకు పషరజలు అందరూ సహకరించాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానంరాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం శానిటరీ సూపర్ వైజర్ వై.నాగరాజు ఆధ్వర్యంలో కాకతీయ నగర్ యాదవుల గ్రేవ్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ మంజులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...ఈ గ్రేవ్ యార్డ్ పరిసరాల లోస్థానికులు ఎవ్వరూ చెత్త పారవేయకుండా సి.సి.కెమెరా %డ% మైకు అనౌన్స్ సౌండ్ సిస్టమ్ నూతన విధానంతో స్థానికులకు అవగాహన కల్పించటం అభినందనీయమన్నారు. శానిటరీ సూపర్ వైజర్ వై.నాగరాజు, ఏఎంఓ హెచ్ మంజుల మాట్లాడుతూ... ఖాళీ స్థలాలలో ఎవ్వరూ బహిరంగంగా చెత్త పారవేయవద్దని సూచించారు. అలా ఎవరైనా చెత్త పారవేస్తే, జీహెచ్ఎంసీ సిబ్బంది అట్టి వారిని గుర్తించి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తుందని హెచ్చరిం చారు. కాలనీ సంఘాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, నూతన విధానాలు అవలంభిస్తూ తమ కాలనీలల్లో చెత్త పాయింట్స్ రహితంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. పారిశుద్యం మెరుగు పరచాలని, అందుకు జిహెచ్ ఎంసి నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కాకతీయ నగర్ కాలనీ వారు రూ.10,000 వేల ఖర్చుతో కెమెరాలు మైకు ఏర్పాటు చేసినం దుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, బీఆర్ఎస్ సీనియర్ నేత గుత్తి చందు, శానిటరీ జవాన్ భాస్కర్, ఎస్ఎఫ్ఏ ఉమాదేవి,కాకతీయ నగర్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రేవంత్ దోపిడీ పాలనను అంతం చేసేదాకా పోరాటాన్ని ఆపబోము

- కుట్రలతో అక్రమ అరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం - రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది..

- కేసులు పెట్టినా ప్రశ్నించడం ఆపేదిలేదు... - కేసులు, నిర్బంధాలు కొత్తకాదు: యశ్వంత్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బీఆర్ఎస్‌కు కేసులు, నిర్బంధాలు కొత్తకాదని బిఆర్ ఎస్ వి సీనియర్ నేత యశ్వంత్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేకసార్లు జైలుకు వెళ్లిన విషయాన్నిన గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తున్నదని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్ దోపిడీ పాలనను అంతం చేసేదాకా పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. తప్పులు ఎత్తిచూపినందుకే రేవంత్ సర్కారు బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై కక్ష సాధింపునకు దిగుతున్నదని ఆరోపించారు. పదకొండు నెలల్లో వందకు పైగా అక్రమ కేసులు పెట్టింటిందని గుర్తు చేశారు. విచారణకు వెళ్లిన దిలీప్‌ను అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అక్రమ కేసులకు భయపడబోమని, అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. ప్రజాపాలనంటే పేద ప్రజలను అక్రమ అరెస్టులు నిర్బంధనలు చేయడమా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెడితే మంచిదన్నారు. ప్రభుత్వాన్ని గాలికి వదిలేసి ఎవర్ని అరెస్టు చేయాలి ఎలా అణచివేయాలి చూస్తున్నారని ఆరోపించారు. లగచర్లలో ప్రజలను అర్ధరాత్రి లాటి దెబ్బలతో వారి కుటుంబాలను చిత్రహింసలు చేయడమే కాంగ్రెస్ చేసిన ప్రజాపాలన అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డిని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిధి కందిగూడలోని శ్రీమహాంకాళీ నల్లపోచమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,కాంగ్రేస్ నాయకులు బాబురావు,మల్లారెడ్డి,సంతోష్ చారి, సత్య నారాయణ,శ్రీహరి,ఆలయకమిటీ చైర్మన్ శివకుమార్,సభ్యులు పాల్గోన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత దేశం తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ దేశప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీ యమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళ వారం దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మల్కాజిగిరి చౌరస్తాలోని ఆమె విగ్రహానికి, ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు తినిపించారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ భారతదేశం కోసం, దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించారని అన్నారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఆమె పేదరిక నిర్మూలన, హరిత విప్లవంలో గణనీయమైన సేవలు అందించి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని ఆయన కొనియాడారు. ఇందిరాగాంధీ ఎంతో మంది మహిళలకు ఆదర్శ నాయకురాలని ఈ సందర్భంగా ఆమె దేశానికి అందచేసిన సేవల ను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్లు వై. ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీ ఎన్ వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బికే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, వెంకటేష్, బాబు, సత్యనారా యణ,పిట్టల నాగరాజు,రాందాస్ సంతోష్ ముదిరాజ్, సిరిగిరి రాజు, శ్రీనివాస్ నాయి, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్,చెన్నారెడ్డి, శ్రీరామ్, కన్నెమల్ల నాగరాజు, రామచందర్,రహీం, కుట్టి శ్రీనివాస్, ఇస్తార్, బ్రహ్మయ్య, రోజా రమణి, ఆశ, కనకలక్ష్మి, లాస్య తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో గెలుస్తామనే ధీమాతో ఆడితే క్రీడల్లో రాణించవచ్చు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,క్రీడలు స్నేహబాశంను పెంపొందించ డంతోపాటు, శారీర క పటుత్వానికి,మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రీ మెట్రిక్,పోస్టు మెట్రిక్ గృహాల విద్యార్థులకు డివిజన్‌ల వారివగా జిల్లా స్థాయిలో నవంబరు,8నుంచి 16వ తేదివరకు నిర్వహించిన కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,రన్నింగ్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌ల సోమవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులకు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల పోటీల్లోకూడ పాల్గొనవల్సిన అవసరం ఎంతో ఉందని,క్రీడలు శారీరక ధృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని,ఓడినవారు మళ్ళీ గెలిచేందుకు ప్రయత్నం చేయాలన్నారు.




ప్రతి రోజు సాధన చేసి, తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని, క్రీడల్లో గెలుస్తామనే విశ్వాసం,ధీమాతోపాటు కృషికూడా ఉండాల న్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి,హై దరాబాద్ జిల్లాకు చాంపియన్‌షిప్‌ను తీసుకురా వాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతోపాటు ఉపాధ్యా యులకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురా వాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మెడ ల్స్,మెమోంటోలను ప్రధానం చేశారు. అంతేగాక వసతి గృహ అధికారులు,పి.ఈ.టి.లకుకూడా ప్రత్యేకంగా మెమోంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న,యువజన క్రీడా అధికారి సుధాకర్,డి.పి.ఆర్.ఓ. అబ్దుల్ కలీమ్,డిప్యూటీ ఏగ్జిక్యూటీవ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ అనంతం,జిల్లా సహాయ అభివృద్ధి అధికారులు టి. నరసింహులు కె. సంజీవులు, డి. కృష్ణమాచారి,వసతి గృహ అధికారులు జ్యోతి, రజని,కిరణ్, సుశాంత్,పి.ఈ.టి.లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పోల్కం వెంకటేష్‌కు ఘన నివాళులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సంతాప సభకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై , ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, ఎస్ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారా యణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, రంగ విజయ్ కుమార్, నాగరాజు, షకిల్, బాలరాజు యాదవ్, శ్రీరామ్, కన్నాతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కమల నగర్‌లో కార్పొరేటర్ మార్నింగ్ వాక్




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్లో స్థానిక కార్పొరేటర్ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలనిలోని సమస్యలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకన్న, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్షేత్ర పర్యటన



రాంగనగర్ డివిజన్‌లోని బాకారం వెస్లీచర్చి,పరిసరాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్షేత్రపర్యటన చేసి సమస్యతీవ్రతను పరిశీలించారు. కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, ముదిగొండ మురళి నవీన్, అరుణ్,వెంకటేశ్,సీఎస్ఐ చర్చి ప్రతినిధులు–బీజే థామస్, కే.జయరావు, కే.సునిల్, సైమన్, కరుణానందం,మైకిల్,విజయకుమార్,కే.జోసెఫ్ పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః**

## ‘నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం’ ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ‘నల్లగొండ జిల్లా సమగ స్వరూపం’ గ్రంథావిష్కరణ సభ నాగార్జున ప్రభుత్వ డిగ్రీకళాశాల నల్లగొండలో జరిగింది. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ కే.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీసీ ఆచార్య సూర్యధసంజయ్, ఆచార్య సాగి కమలాకరశర్మ, డా.ఎస్.ఉపేందర్, డా.వెల్దండ శ్రీధర్,డాక్టర్ బండారు సుజాతాశేఖర్ ప్రముఖ రచయిత్రి, డా.సాగర్లసత్తయ్య, పున్న అంజయ్య,మనోహరి,డా.జుర్రు చెన్నయ్యపాల్గొన్నారు. బండారు సుజాతాశేఖర్ మాట్లాడతూ ఈ పుస్తకం నల్లగొండ సాహిత్యచరిత్రను నేటితరానికి పరిచయం చేస్తుందని అన్నారు. ఈమేరకు బండారు సుజాతాశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు


## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా

### కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధి రెడ్డి బస్తి లో నెలకొన్న సమస్యలను మంగళవారం బస్తీ వాసులను అడిగి తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తి వాసులు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, నమ్మిన ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని ఆయన అన్నారు. అలాగే సీసీ రోడ్ కొరకై ప్రాంత వాసుల విన్నపాన్ని తప్పకుండ వారం రోజుల్లో సీసీ రోడ్ నిర్మాణం జరిగే విదంగా కృషి చేస్తాం అని తెలిపారు. రెడ్డి బస్తి నందు బస్తీ వాసులకు చెత్త చెదారం బహిరంగంగా వేయకూడదని విన్నవించడం జరిగింది. బహిరంగంగా చెత్త వేస్తే బస్తి వాసులు రోగాల బారిన పడే అవకాశం ఉందని మన ఇంటి వద్దకే చెత్త సేకరించే వాహనం వస్తుందని, కార్మికులకు చెత్త అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శానిటేషన్ జవాన్ నరసింహ, ఎస్.ఎఫ్.ఎ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు రంపురం శ్రీనివాస్, యోగి రాజ్, బస్తి వాసులు మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, వినోద్ కుమార్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్‌కు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఊహాశక్తి కోసం హైదరాబాద్‌కి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ స్పేస్‌షిప్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బెంగళూరు, చెన్నైలలో విజయవంతమైన పర్యటనను పూర్తి చేసిన తర్వాత, ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ యొక్క ఐకానిక్ ఫాంటసీ స్పేస్‌షిప్ తన బ్రాండ్ యొక్క వినూత్న ప్రచారం బిగ్ ఫాంటసీస్: గివ్వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్‌ను కొనసాగిస్తూ ప్రయాణం యొక్క తదుపరి దశ కోసం హైదరాబాద్‌కు చేరుకుంది. నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్లో ఈ కార్యక్రమం జరిగింది. తమ ఊహలకు జీవం పోసిన ఉత్సాహభరితమైన విద్యార్థుల బృందంను ఇది కలుసుకుంది. ఐటిసి లిమిటెడ్ , బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ ఈ కొత్త కార్యక్రమంను ప్రారంభించడంపై వ్యాఖ్యానిస్తూ, సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ వద్ద పిల్లల జీవితాన్ని సాధారణత నుంచి అసాధారణంగా మార్చేందుకు ఫాంటసీ ఊహ శక్తి కీలకమని మేము నమ్ముతున్నామన్నారు. 'బిగ్ ఫాంటసీస్'తో, భారతదేశంలో చక్రాలపై మునుపెన్నడూచూడని సాంకేతికతను మేము తీసుకురావడానికి గర్వపడుతున్నామన్నారు. పిల్లలు తమ భావాలను వ్యక్తీకరించడానికి వారి కల్పనలను సజీవంగా చూడడానికి ఒక ప్రత్యేకమైన వేదికను ఇది అందిస్తోందన్నారు. రాబోయే నెల రోజులలో నగరంలోని చాలా మంది పిల్లలకు ఈ అనుభవాన్ని అందించాలని మేము కోరుకుంటున్నాము.. అని అన్నారు.




ఫాంటసీ స్పేస్‌షిప్–అధునాతన ఇంటరాక్టివ్ స్క్రీన్‌లతో ప్రత్యేకంగా రూపొందించబడిన బస్సు. అత్యాధునిక సాంకేతికత కలయికతో ఇది ఉంటుందని, ఇది పిల్లల చేతితో గీసిన డిజైన్లను శక్తివంతమైన డిజిటల్ క్రియేషన్లుగా మారుస్తుందని చెప్పారు.

# అతిపెద్ద బయో అగ్రి ఇన్‌పుట్ నిపుణుల సమావేశం బయో అగ్రి 2024 ప్రారంభం


★తక్కువ వనరులతో ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయండి: డాక్టర్ వి ప్రవీణ్ రావు, వైస్ ఛాన్సలర్, కావేరీ యూనివర్సిటీ ★ భారతీయ వ్యవసాయానికి సమాంతరంగా ఏ విజయగాథలు లేదు. భారతదేశం యొక్క ప్రపంచ ఆధిపత్యం వ్యవసాయ వస్తువుల అంతటా విస్తరించింది: డాక్టర్ ప్రవీణ్ రావు ★ స్థిరమైన జీవ వ్యవసాయానికి అంకితమైన రెండు రోజుల పూర్తి సమావేశం ★ ఆహార వృధాలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. భారతీయ ఇళ్లలో ప్రతి వ్యక్తి సంవత్సరానికి **50** కిలోల ఆహారం వృధా చేస్తున్నారు, ఇది దాదాపు **6.7** కోట్ల టన్నులు, దీని విలువ డబ్బుల్లో రూ. **92,000** కోట్లు. ★ బయోలాజికల్స్ తదుపరి వ్యవసాయ సాంకేతిక విప్లవం: డాక్టర్ రోజర్ త్రిపాఠి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బయో అగ్రి ఇన్‌పుట్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ బయో అగ్రి 2024 యొక్క 4వ ఎడిషన్, సుస్థిర జీవ వ్యవసాయానికి అంకితమైన ప్రీమియర్ కాన్ఫరెన్స్, ఎక్స్‌పో మంగళవారం రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి ఇతివృత్తం జీవ వ్యవసాయం: ప్రకృతి విజ్ఞతను ఉపయోగించడం. భారతదేశం, ఇతర దేశాలలోని అగ్రి–ఇన్‌పుట్ పరిశ్రమ నుండి 250 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. రెండు రోజుల్లో 35 స్పీకర్ సెషన్లు, ప్యానెల్ చర్చలు ఉన్నాయని ప్రెసిడెంట్ డాక్టర్ రెడ్డి తన ప్రారంభ వ్యాఖ్యలలో తెలిపారు.'వాతావరణ మార్పుల యుగంలో వ్యవసాయ పరివర్తనకు నేల, నీటి నిర్వహణ పరిష్కారాలు' అనే అంశంపై మొదటి ప్రధాన ఉపన్యాసం చేస్తూ, కావేరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ప్రవీణ్ రావు, తక్కువ వనరులతో ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని పరిశ్రమను కోరారు. 1960 నుండి 2023 వరకు, భారతీయ వ్యవసాయానికి సమాంతరంగా ఏ విజయగాథలు లేవు. భారతదేశం యొక్క ప్రపంచ ఆధిపత్యం అన్ని వ్యవసాయ వస్తువులపై విస్తరించింది. వ్యవసాయ–ఎగుమతులు 53.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భారతదేశం 550 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే, ఈ విజయానికి తగిన మూల్యాన్ని కూడా చెల్లిస్తున్నామన్నారు. అందుకు చాలా సవాళ్లు ఉన్నాయి. 2010 నుండి 2050 వరకు ఆహార డిమాండ్ 71% పెరిగింది. ఆహార పోషకాహార భద్రత మరియు సుస్థిరత నేడు ఎందుకు ముఖ్యమైనవని ఆయన అడిగారు.

భారతదేశం 274 రోజులలో 255 రోజులలో (జనవరి 1 నుండి సెప్టెంబర్ 30, 2024 వరకు) లేదా సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో 93% రోజులలో అతి విపరీత వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంది. విపరీత వాతావరణ సంఘటనలు 3,238 మందిని చంపాయి. 3.2 మిలియన్ హెక్టార్ల పంట విస్తీర్ణాన్ని ప్రభావితం చేశాయి. 9457 జంతువులు చనిపోయాయి. భారతదేశంలోని దాదాపు 80% మంది చిన్నకారు రైతులు కనీసం ఒక వాతావరణ ప్రమాదం వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉంది. 2030 నాటికి ప్రపంచ మంచినీటి డిమాండ్ 40% సరఫరాను అధిగమిస్తుంది. నీటి డిమాండ్ 1195 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉంటుంది అని డా. ప్రవీణ్ రావు తెలిపారు వాతావరణ మార్పు పంట దిగుబడిపై ప్రభావం చూపుతోంది. చాలా ఆహారం వృదా అవుతుంది. భారతీయ ఇళ్లలో ప్రతి వ్యక్తి సంవత్సరానికి 50 కిలోల ఆహారం వృధా అవుతుంది. దాదాపు 6.7 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది, దీని విలువ దాదాపు రూ. 92,000 కోట్లు. ఆహారాన్ని వృధా చేసే విషయంలో అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నాం.

# భువనగిరి కోట ఫోటోఎగ్జిబిషన్..!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : భువనగిరి కోట ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమైంది.సృష్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాలార్జంగ్ మ్యూజియం లో ఈ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. వరల్డ్ హెరిటేజ్ వీక్ 2024 వేడకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం, ఇతర ప్రభుత్వ సెలవుదినాల్లో కాకుండా ఉదయం 10గం.లనుండి సా.5గం.లవరకు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించవచ్చు. సాలార్జింగ్‌మ్యూజియం డైరెక్టర్ ఆశిష్ గోయల్,సృష్టి ఫౌండేషన్ మేజేజింగ్ ట్రస్టీ ఎస్.రమేశ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 22న 'కురుక్షేత్ర అనుస్మరణీయ'పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రచయిత కొత్త అరుణ్ రచించిన పుస్తకం కురుక్షేత్ర అనుస్మరణీయ( పార్ట్1) పుస్తకావిష్కరణ ఈనెల 22న ఉదయం 10గం.లకు రవీంద్రభారతిలో నిర్వహించనున్నారు. ఈమేరకు కొత్త అరుణ్ ఓ ప్రకటనలో తెలిపారు. కురుక్షేత్ర యుద్ధంపై వచ్చిన కలను పుస్తకంగా తీసుకువచ్చిన్నట్లు కొత్త అరుణ్‌పేర్కొన్నారు. వాసవి మహిళాసమాఖ్య ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి,బీఆర్‌ఎస్ యువనేత బొగ్గారపు దయానంద్ పాల్గొంటారని తెలిపారు. 250బీసీ కాలంలో ఒక తెలివైన గణిత శాస్త్రజ్ఞుడు పురాణయుద్ధానికి అద్భుతమైన సమాంతరాలను కనుగొనడమే ఈ పుస్తక ప్రధాన మూలమని కొత్త అరుణ్ పేర్కొన్నారు.సాహితీకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన రచనను ఆదరించాలని కోరారు.




కాప్రా,మేజర్ న్యూస్ : ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించడమే తమ ధ్యేయమని పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కొండోజు హనుమయ్య,చిలువేరు సుదర్శన్ లు పేర్కొన్నారు. మంగళవారం కోనూరు,వరంగల్,జనగామ జిల్లా పరిషత్ హైస్కూల్ 1976బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎఎస్ రావునగర్ డివిజన్ జైజవాన్ కాలనీలో గల విశ్వకర్మ ట్రస్ట్ భవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయులు సత్యనారాయణ, దామోదర్,పూర్వ విద్యార్థులు రాజారాం,ఆగయ్య, నరసయ్య,రాజయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్ రెడ్డి,చిన్న యాదగిరి,పెద్ద యాదగిరి పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీకి నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీకి నివాళు లర్పించారు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ. మూసాపేటలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చున్ను పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు.

బండి రమేష్, సతీష్ రెడ్డి, రఘు, సతీష్ గౌడ్, వేణు, సంతు, కర్క పెంటయ్య, మనోజ్, ఏ మల్లేష్ యాదవ్, వినయ్, సచిన్, స్వరూప, జోగమ్మ, కే శీను, నరసింహ, టింకు, జాకీర్, నయీమ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృాషి చేస్తానని, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దూలపల్లి పారిశ్రామిక వాడకు చెందిన దూలపల్లి ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (దివ) సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి జీడిమెట్ల – దూలపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లను నిర్మించాలని, అదేవిధంగా ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక వాడ తర్వాత అతి పెద్దదైన దూలపల్లి పారిశ్రామికవాడకు నిత్యం వేలాది వాహనాలు పరిశ్రమల్లో తయారు చేసిన ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్నాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పారిశ్రామిక వాడల అభివృాఎద్ధిని విస్మరించిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు జీడిమెట్ల – దూలపల్లి ప్రధాన రహదారిని అభివృాఎద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలకు ఉపయో గకరంగా ఉండడంతోపాటు ఈ ప్రాంతం గుండా దూలపల్లి, కొంపల్లి ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి సైతం ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పరిశ్రమలను ప్రభుత్వాలు కేవలం పరిశ్రమల మాదిరిగా చూడకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కల్పతరువుగా, ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చే ఇంధనంగా భావించి పారిశ్రామిక వాడల అభివృాఎద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించా లన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల కాలంలో పారిశ్రామిక వాడలను వేలాది కోట్ల రూపాయలతో అభివృాఎద్ధి చేయడంతో పాటు నూతన పారిశ్రామిక వాడలను నిర్మించి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృాఎద్ధి చేశారన్నారు. ఇక దూలపల్లి పారిశ్రామిక వాడలోని రోడ్ల నిర్మాణంతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం, మౌలిక వసతులైన త్రాగునీటి సౌకర్యం, పార్కుల అభివృాఎద్ధికి తాను శాయశక్తుల కృాఎషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటే శ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి సాంబ శివరావు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, సంక్షేమ సంఘం సభ్యులు ఇక్బాల్, శివ సుందర్, శశికాంత్, మేఘనాథ్ రెడ్డి, మూర్తి, శంకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత కోసం ఎంతగానో కృషి చేసిన ఇందిరాగాంధీ : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మహిళా సాధికారిత కోసం ఇందిరాగాంధీ ఎంతగానో కృాఎషి చేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఇందిరాగాంధీ గొప్ప దార్శనికత కలిగిన నాయకురాలని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా, భారత రత్న, ఇందిరాగాంధి జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ బుచ్చిరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి జి ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బొబ్బరంగారావు, ఆరిఫ్, జి వరమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, చాంద్ పాషా, రమేష్ మంజూల్కర్, విజయ్ గుప్తా, కృాఎష్ణ యాదవ్, గుమస్త మధుసూదన్, గౌరిశెట్టి శివ, షాకీర్, లాల్ మహమ్మద్, కె శంకర్, తోకల శ్రీను, మల్లం శ్రీను, జనార్ధన్, మోహన్ రావు, మక్బుల్ బాయ్, మురళి, వీరబాబు, అరుణ్, రఘు రెడ్డి, ఈ.ఆంజనేయులు ముదిరాజ్, గుబ్బల రమణ, సుబ్రహ్మణ్యం, బలరాం, పాటిల్, ప్రేమ్, రంగనాథ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. **★ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కూన శ్రీశైలం గౌడ్....** అనంతరం నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# అంతర్రాష్ట్ర ఓఎల్ఎక్స్ మోసగాడిని అరెస్టు చేసిన పంజాగుట్ట పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఓఎల్ఎక్స్ ప్లాట్ ఫామ్ పేరిట అమాయకులను నిండా మోసగించి,తప్పించుకుని తిరుగుతున్న ఓ పేరుగాం చిన ఘరానా అంతర్రాష్ట్ర ఓఎల్ఎన్స్ మోసగాడిని పంజాగుట్ట పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి,మోసగాడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి రెండు సెల్ఫోన్లు,మూడు సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు పంజాగుట్ట డివిజన్ ఏ.సి.పి.ఎస్. మోహన్కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం. విజయ్కుమార్ పర్యవేక్షణలో,ఏ.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని భవానీనగర్కు చెందిన మరిసర్ల బాలాజీ నాయుడు (35) వాస్తవానికి ఇతను ఎస్.వి. యూనివర్సిటీనుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడని, ప్రారంభంలో ఇతని లక్ష్యం ప్రీ –యూజిడ్ మొబైల్ ఫోన్లలను ఓ.ఎల్.ఎక్స్ద్వారా తగిన ఒప్పందం చేసుకుని,ధర విషయంలో ఏలాంటి నేగోషియన్ చేయకుండ తక్కువ ధరకే ఫోన్లకు ఒరిజినల్ ఫోలోలను మొబైల్లకుఅతకబె ట్టి వ్యాపార లావాదేవీలు కొనసాగించేవాడని ఏ.సి.పి.తెలిపారు. ఇతను నేరుగా శ్రద్ధకలిగేవిధంగా బయ్యర్నుంచి ఒరిజినల్ సెల్లర్ను వెరిఫికేషన్ చేసి,ఇరు పార్టీలకు తగిన సమాచారం అందించి,వ్యాపార లావాదేవీలకోసం అతను యు.పి.ఐ. ఐడి లేదా క్యూ ఆర్ కోడ్ద్వారా చెల్లింపు చేస్తున్నట్లు నటించి, అనంతరం బయ్యర్,సెల్లర్ల ఫోన్లను బ్లాక్లో ఉంచి,వారిని నిండా మోసగిస్తుంటాడని ఆయన తెలిపారు. ఈ ఘరానా మోసగాడు 2018నుంచి మోసాలకు పాల్పడుతున్నాడని,ఇతని చేతిలో సుమారు 200 మంది అమాయకులు నిండా మోసపోయారని, సుమారు 50నుంచి 60లక్షల మేరకు అమాయకులను మోసగించినట్లు ఆయన చెప్పారు.



ఈ ఘరాన మోసగాడిమీద 138 మంది బాధితులు నేరుగా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇతని చేతిలో అధికంగా మోసపోయింది తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారే అధికంగా ఉన్నట్లు ఏ.సి.పి. తెలిపారు. ఇతనిమీద ఇప్పటికే గ్రేటర్లోని మూడు పోలీస్ కమీషరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో 19 కేసులు నమోదు అయినట్లు,ఈ ఘరానా నిందితుడు ఆచూకి గురించి పంజాగుట్ట పోలీసులు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు వలపన్ని ఏర్రమంజిల్ ప్రాంతంలో అతన్ని పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసును ఛేధించిన వారిలో పంజాగుట్ట ఇన్స్పెక్టర్ బి. శోభన్,డి.ఐ. బి. శ్రవన్కుమార్, ఎస్.ఐ.లు బి. శివశంకర్,నరేష్,పోలీసులు జి. సంతోష్కుమార్, మహ్మద్ జిలాని,కె. గోపికుమా ర్లు ఉన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. విజయ్కుమార్ ప్రత్యేకంగా వీరంతా కల్సి ఘరానా మోసగాడిని ఎంతో చాకచక్యంగా పట్టుకున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉస్మానియా ఆసుపత్రి ఓ.పి. క్యాజువాల్టీ హాల్లో పంది కొక్కుల స్వైర విహారం

## రోగుల సహాయకులు నిద్రపోయిన స్థలాల్లో యధేచ్ఛగా పంది కొక్కుల పరుగులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉస్మానియా జనరల్ ఆసుపత్రి క్యాజువాల్టీహాల్లో పందికొక్కులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ పంది కొక్కులను చూసిన రోగుల బంధువులు,సహాయకులు ఎంతో ఆశ్చర్యానికి గురిఅవుతు న్నారు. రోగులకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రిలో పంది కొక్కులు స్వైర విహారం చేయడం అందరిని తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పంది కొక్కులు,ఏకంగా రోగుల సహాయకులు నిద్రిస్తున్న ప్రాం తానికి చేరుకోవడంతో, ఒక్కసారిగా రోగుల సహాయకులు పంది కొక్కులనుచూసి భయంతో పరుగులు తీసే పరిస్థితి నెలకుంది. అయినా తెలుగు రాష్ట్రాల్లోనే ఎంతో పేరు,ప్రఖ్యాతులు గడించిన ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో పంది కొక్కులు స్వైర విహారం చేయడంపట్ల రోగులు,వారి బంధువులు,సహాయకులు ముక్కుమీద వేలేసుకుంటున్నారు. దర్జాగా పంది కొక్కులు ఆసుపత్రి ప్రాంగణంలో స్వైర విహారంచేస్తుంటే, ఆసుపత్రి సిబ్బంది ఏందుకు పట్టించుకోలేదనే విమర్శలు రోగుల సహాయకులనుంచి వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఒ.పి. భవన్లోని క్యాజువాల్టీ పరిసరాల్లో రోగుల సహాయకులు తిను బండారాలను ఏక్కడ పడితే అక్కడే పడవేయడంతో,పందికొక్కులు డ్రైనేజీ మ్యాన్హోళ్ళనుంచి బయటికివచ్చి,వార్డులో దర్జాగా పరుగులు తీశాయి. అయితే వార్డులో దర్జాగా పంది కొక్కులు సంచరించడంతో క్యూ.పి.ఎం.ఎస్.ఇన్ఛార్జీ ఈ విషయాన్ని సీరియస్గా తీసుకుని,క్యాజువాల్టీలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సూపర్వైజర్ను సోమవారం రాత్రి సస్పెండ్ చేసినట్లు సెక్యూరిటీ వర్గాలద్వారా తెలిసింది. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దిన ఉస్మానియా ఆసుపత్రికి నేడు పంది కొక్కుల స్వైరవిహారంవల్ల, ఉస్మానియా ఆసుపత్రి ప్రతిష్టకు తీవ్ర భంగం ఏర్పడినట్లు అయింది. ఏది ఏమైనా అప్పటి ఉస్మానియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ హాయంలో ఇలాంటి సంఘటనలకు తావులేకుండా ఉండేది,నేడుమాత్రం ఆసుపత్రి పరిస్థితి ఏందుకు దిగజారిపోతుందో ఆసుపత్రి వర్గాలవారికే తెలియాలి.

# మహిళా శిశు సంక్షేమ శాఖ హోమ్లోగల స్క్రాప్ వేలానికి ఆసక్తిగలవారు పాల్గొనాలి

## జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగరం అమీర్పేట్లోగల స్టేట్ హోమ్లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ ప్రాంగణంలోగల డిపార్టుమెంటల్ ఇనిస్టిట్యూషన్స్, కూకట్పల్లిలోని అల్విన్ కాలనీలోగలస్వధార్ హోమ్ బిల్డింగ్నందుగల తమ కార్యాలయంలో స్క్రాప్–ట్యూబ్లైట్లు,ఇనుప మంచాల షీట్లు,మంచాల స్టాండ్లు,సీలింగ్,టెబుల్ ఫ్యాన్లు,చెక్క అల్మారా,ట్యూబ్లైట్ సెట్లు,చెక్క బల్లలు,చెక్క అల్మారా,డబుల్ బర్నర్ గ్యాస్ స్టవ్,10 లీటర్ల కుక్కర్లు,15,10,5,3 కిలోల బోగనాలు,ఎస్.టైప్ కుర్చీలు, ఎల్.ఈ.డి.బల్బులు,కంప్యూటర్ కీబోర్డులు,సి.సి. కెమెరాల వైర్,ర్యాక్స్,నీటి పైపులు,ఐరన్ ట్రంక్ పెట్టె బాక్సులు,ఉపయోగంలోలేని ప్లాస్టిక్,ఇనుప చెక్క సామాన్లను వేలం వేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా సంక్షేమ అధికారి,మహిళా,శిశు దివ్యంగులు,వయో వృద్ధుల శాఖ అధికారి అక్కేశ్వర్రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు ఈ వేలంలో పాల్గొనేవారు రూ.10,000/– (రూపాయలు పదివేలు మాత్రమే),డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్,హైదరాబాద్ గారి పేరున డి.డి. తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ నియమ,నిబంధల ప్రకారం ఈనెల 26వ తేదిన మధ్యాహ్నం 3.00 గంటలకు వేలం వేయబడుతుందని అక్కేశ్వర్రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన సినిమాటిక్ ఎక్స్‌పో

## సినిమాటిక్ ఎక్స్పో లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్న ప్రసాద్ గ్రూప్స్ ఛైర్మన్ రమేష్ ప్రసాద్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : సినిమా నైపుణ్యం, సాంకేతిక ఆవిష్కరణల గురించి తెలిపేందుకు హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్లో ఏర్పాటు చేసిన సినిమాటిక్స్ ఎక్స్పో కార్యక్రమం మంగళవారం ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాటిక్స్ ఎక్స్పోలో ఏర్పాటు చేసిన పలు రంగాల సాంకేతికతను తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీ రంగానికి విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలకు సినీ హీరో సుధీర్బాబు, పీజీ విందా చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గ్రూప్స్ చైర్మన్ రమేష్ ప్రసాద్కు సినిమాటిక్ ఎక్స్పో లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. అనంతరం రెండు మిలియన్లకు పైగా ఆన్లైన్ ఓటింగ్తో ఫ్యాషన్, టెక్, ఫుడ్ వంటి 15 రంగాల్లో అసాధారణమైన కంటెంట్ను సృష్టించిన వారికి తెలుగు డీఎంఎఫ్ క్రియేటర్స్ అండ్ ఇన్ఫ్లుయెన్సర్స్ సంస్థ అవార్డులను అందించింది. ఈ సందర్భంగా సుదీప్ ఛటర్జీ, సత్యాంశు సింగ్, ఇంద్రగంటి మోహన కృష్ణ వంటి ప్రముఖ వక్తలు.. స్టోరీ టెల్లింగ్, సినిమాటోగ్రఫీ, సినిమాల్లో సాంకేతిక పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని సినీ దిగ్గజాలు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా,కె.కె. సెంథిల్ కుమార్ సహా పలువురు ప్రముఖుల చేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమాటిక్స్ ఎక్స్పోకు అపూర్వ స్పందన వచ్చిందని భవిష్యత్తులో తాము ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## జలమండలిలో పనిచేస్తున్న జి.పి.ఈ.నుంచి ఎస్.పి.ఈ.-ఎస్.పి.ఈ.నుంచి టెక్నిషియన్-2 ఉద్యోగులకు పదోన్నతి కల్పించండి

### జి.ఓ.80 ప్రకారం ఇటీవలే బదిలీ అయ్యారు-తిరిగి బదిలీ చేయకండి.....

సిటీబ్యూరో,మేజర్న్యూస్: జల మండలి విభాగంలో వాటర్ సప్లయ్-సివరేజీలో విధులు నిర్వహిస్తున్న జి.పి.ఈ.నుంచి ఎస్.పి.ఈ.వరకు, ఎస్.పి.ఈ.నుంచి టెక్నీషియన్-2 ఉద్యోగులకు పదోన్నతి కల్పించండి,వీరిని ఏమాత్రం బదిలీ చేయవద్దంటూ వాటర్వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్రపల్లి లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శులు ఏల్లమయ్య,మేడ్చల్ శ్రీను,మహ్మద్ జమీల్ అహ్మద్,పి. శ్రీనివాస్రెడ్డి,కొమరయ్య,ఉపాధ్యక్షులు ఏ. ఉదయ్కుమార్లు ప్రత్యేకంగా జల మండలిబోర్డు డైరెక్టర్ (పర్సనల్)కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరంతా ప్రమోషన్ లిస్టులో ఉన్నారని,వీరిని బదిలీ చేయవద్దని,జి.ఓ.80 ప్రకారం ఇటీవలే బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి బదిలీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని, బోర్డు ఉన్నతాధికారులు మానవతాదృక్పథంతో వీరిని ఏమాత్రం బదిలీ చేయకుండా,సత్వరమే పదోన్నతి కల్పించే దిశగా తగిన నిర్ణయం తీసుకుని తమ యూనియన్ ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు వారు బోర్డు డైరెక్టర్కు సమర్పించిన వినతిపత్రంలో విన్నవించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్ ఆగ్రహించిన బీజేపీ నేత తాతా రవి

## - కిషన్ రెడ్డి పై రేవంత్ వాఖ్యలపై అభ్యంతరం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; కిషన్ రెడ్డి తట్ట బుట్ట సదురుకొని గుజరాత్ కి వెలితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటలీకి వెళ్తారా అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాతా రవి ప్రశ్నించారు. ఒక విదేశీ వనితకు ఊడిగం చేసే నీవు మా కిషన్ రెడ్డి గురించి మాట్లాడుతున్నావా విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్ర ఒక ప్రకటన విడుదల చేశారు. అదృష్టం కొలది సీఎం అయ్యావ్, చక్కగా పరిపాలించకుండా మంచి వ్యక్తి కిషన్ రెడ్డి పై విమర్శించడం తగదన్నారు. అంతా మీడిసి పాటు వద్దనీ, రేవంత్ రెడ్డి మీరేందో మీ బతుకేందో మాకు తెలుసని పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కాళ్లు కడిగి నెత్తిలో చల్లుకున్న మీకు ఇండియాలో ఉండే అర్హత లేదని, మెరిసేదంతా బంగారం కాదని, ఇదే జీవితం అనుకుంటున్నావేమోనని, మహామానులు లాంటి వారే ఆచూకీ లేదని, మంచి మంచి వాలాను విమర్శించే ముందు ఆలోచించాలని తాత రవి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : పెట్ బషీరాబాద్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న డిసెంబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గండి మైసమ్మలోని మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో జిలా పార్టీ కార్యాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు, యువజన విభాగం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'మిస్ టీన్ గ్లోబల్ ఏషియా' అవార్డు విజేత 'శ్రియ'



ముషీరాబాద్/మేజర్ న్యూస్ :తెలుగు అమ్మాయి,భరతనాట్యం లో ప్రతిభావంతురాలు ,కాస్మిక్ డ్యాన్స్ అకాడమీ డైరెక్టర్ శ్రియ గద్దం (14యేళ్ళ వయస్సు),రెడ్మాండ్ వాషింగ్టన్ స్టేట్,యూఎస్ఏ)అత్యంత ప్రతిష్ఠాత్మక 'మిస్ టీన్ గ్లోబల్ ఏషియా' 2024-2025 అవార్డు విజేతగా నిలిచింది. బాలివుడ్ డ్యాన్స్ను సుమారు 30మంది బాలలకు నేర్పుతుంది శ్రియ.ఈ కార్యక్రమాన్ని మేనకాసోని యూఎస్ఏలో నిర్వహించారు.శ్రియ ఎన్నో ఇంటర్నేషినల్ అవార్డులను సాధించారు.శ్రియ మెడిసిన్ చదవి న్యూరోసర్జన్ కావాలని ఆకాంక్షిస్తుంది.శ్రియ తల్లిదండ్రులు శ్వేత గద్దం, విజయ్గద్దం.శ్రియ అంకితభావం, క్రమశిక్షణ, లక్ష్యసాధన ఎంతో గొప్పవని శ్వేత, విజయ్ ఓ ప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.హర్షం వ్యక్తం చేసారు.

## అమ్మవారి అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలి

### - టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఈదమ్మ మాత అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం నాగోల్ లోని ఈదమ్మ మాత ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, చుకయ్య, శంకర్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, మధు, కార్తిక్ , విజయ్, సంజీవ్, విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకామయి కాలనీలో త్వరలో రోడ్ పనులు ప్రారంభిస్తా

## : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : ద్వారకామయి కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరై రెండు నెలలు అవుతుందని, త్వరలోనే పనులు ప్రారంభమైతాయని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. మంగళ వారం మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకామయి కాలనీ వాసులు, కార్పొరేట ర్ ను కలిసి రోడ్ల సమస్యలు తీర్చాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుబ్బయ్య, భరత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు సహకరించాలి

– నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 19) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్‌లో సర్వే ఎన్యుమరేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్మెన్ కౌన్సిలర్ గోపాల సునిత, వల్కే విజేతలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధిని గాడిలో పెట్టడం జరిగిందన్నారు. గత సంవత్సరం కాలంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి వాటిని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. అయితే ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఎంతో ఉపకరించనుందని తెలిపారు. ఈ మేరకు ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న జాతర బ్రహ్మోత్సవాలు






కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): కడ్తాల్ మండలం మైసిగండిలో మైసమ్మ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం శతచండీ హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హోమంలో తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, అరుణ్ కుమార్ దంపతులు, బ్లాక్ కాంగ్రెస్ అధక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, గీత దంపతులు, శ్రీనివాస్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా జాతర బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలి పంతు నాయక్, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలత, ఆలయ పూజారులు, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, మాధారం యాదగిరిగౌడ్, అర్చక ఉద్యోగులు బి. చంద్రయ్య, రాములు, వెంకటేష్, శ్రీనివాస్, విజయ్, రామకృష్ణ వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల భవన నిర్మాణానికి ఆర్థిక సాయం

### లక్ష విరాళంగా ఇచ్చిన విశ్రాంత తహసీల్దార్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబరు 19): షాద్‌నగర్ పట్టణంలో నూత నంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణంలో దాతలు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విశ్రాంత తహసీల్దార్ సరాపు జగదీశ్వర్ కలిసి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. మంచి పనులకు ఎల్లప్పుడు సహకరిస్తామని, ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణం చేయాలనే గొప్ప నిర్ణయం అభినందనీయమని అన్నారు. గొప్ప ఆశయంతో చేపడుతున్న కార్యక్రమానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కళాశాల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన సరాపు జగదీశ్వర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఎస్సీ,ఎస్టీ లబ్దిదారులకు సబ్సిడీని త్వరగా అందించాలి

–జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో ఏస్సీ,ఏస్టీ లబ్ధిదారులకు వివిధ శాఖలద్వారా అందించిన వాహనాలకు సంబంధించిన సబ్సిడీని వెంటనే అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టిజిప్రైడ్ స్కీమ్ కింద ట్రాన్స్‌పోర్ట్,ప్యాసింజర్,గూడ్స్ వాహనాలకు సంబంధించిన సబ్సిడీపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వంనుంచి సబ్సిడీ అందగానే వెంటనే లబ్దిదారులకు చెల్లించాలని ఆయన సూచించారు. యువత అభిరుచి మేరకు వివిధ పారిశ్రామిక రంగాల్లో శిక్షణ అందించి, వారు ఆర్థికంగా బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జి.ఎం.పవన్‌కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఏగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా. రమేష్,డి.టి.డబ్ల్యు.ఓ. కోటాజీ,ఎల్డీఎం. సుబ్రమణ్యం,ఐ.పి.ఓ. హేమ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ , ప్రజల సంక్షేమానికి పాటు పడిన నాయకురాలు ఇందిరాగాంధీ

– కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తొలి మహిళా ప్రధానమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టిన ఇందిరాగాంధీ దేశ రక్షణతో పాటు ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకవచ్చి దేశవిదేశాలలో అందరి మన్ననలు పొందారని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి గుర్తు చేశారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఎస్పీఆర్‌హిల్స్‌లో మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: అక్రమంగా నిలువ ఉంచి, రాత్ర వేళలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం ఎల్బీ నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ ఫైజ్ అనే వ్యక్తి టీకేఆర్ కమాన్, మీర్పేట్, సరూర్నగర్, కర్మన్ఘాట్, ఎల్బీ నగర్, చైతన్యపురి తదితర ప్రాంతాల్లో స్థానిక లబ్ధిదారుల నుంచి కొంత మంది వ్యక్తులు పీడీఎస్ బియ్యాన్ని సేకరించి నిందితుడు సయ్యద్ ఫైజ్కు సరఫరా చేస్తున్నట్టు విచారణలో తేలింది. రూ. 15/కేజీ. పీడీఎస్ బియ్యాన్ని సేకరించిన సయ్యద్ ఫైజ్ సరూర్నగర్ శ్రీనివాస్ కాలనీలోని రెండు గదుల్లో బియ్యాన్ని నిల్వ చేసి, ఆ పీడీఎస్ బియ్యాన్ని రాత్రవూట చిన్న చిన్న గూడ్స్ వాహనాల ద్వారా భారీ లారీలో ఎక్కించి జహీరాబాద్కు బియ్యాన్ని తరలిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించి పిడిఎఫ్ బియ్యంతో పాటు సయ్యద్ ఫైద్ ను పట్టుకున్నారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న విషయాన్ని ఒప్పుకోవడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది

: స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుండగా.. ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోందని స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్ పేర్కొన్నారు. మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో గల 128 వార్డ్ జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సంబందించి భధ్రపరిచిన పత్రాలను స్పెషల్ ఆఫీసర్ మయంక్ మిట్టల్ ఐఏఎస్ పరిశీలించారు. సర్వేకి సంబంధించిన వివరాలను ఉప కమిషనర్ ఎల్.పి మల్లా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భగత్ సింగ్ నగర్ లో కొనసాగుతున్న సర్వేని ఎన్యుమరేటర్ ద్వారా వివరాలు సేకరించి వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ ఎల్.పి మల్లా రెడ్డి, డీపీవో హరి ప్రియ, నోడల్ ఆఫీసర్స్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : స్ట్రీట్ కాజ్‌సంస్థ శామీర్‌పేట మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రద్ధా ఎక్స్‌టెన్షన్స్ కొంపల్లి వారి సహకారంతో 50మంది నిరుపేద విద్యార్థుళకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసారు. తనిష్క,ప్రణీత్,కృష్ణ .ప్రత్యూష, హారిక తదితరులు స్ట్రీట్‌కాజ్ సంస్థ సభ్యులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.సర్పంచ్ కుమార్ యాదవ్, హెచ్ఎం ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.గుడ్‌టచ్, బ్యాడ్ టచ్,చైల్డ్ ట్రాఫికింగ్..అంశాలపై సంస్థ సభ్యులు విద్యార్థులకు వివరించారు. అవగాహన కల్పించారు. ఈమేరకు స్ట్రీట్ కాజ్ సంస్థ సభ్యులు పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

# దేవేందర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్పేట్ సీనియర్ సిటిజన్స్ నుండి బర్త్డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో అందే దేవేందర్ పుట్టినరోజును ఆయన స్వగృాఎహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవేందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులందరి సమక్షంలో జరిగినందుకు దేవేందర్ ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమానికి మనోజ్ యాదవ్ పద్మ ,పాండురంగం పయ్యావుల సత్తయ్య ,నక్క రమేష్, మల్లేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, నామాల కృాఎష్ణ, కొండ హంశారామ్ , గడ్డమీది సత్యనారాయణ, తండు అంజయ్య పాల్గొన్నారు.